PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 119 | విజయవాడ, బుధవారం 30 నవంబర్ 2022 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 30 November 2022 | Rs

వివేకా హత్య కేసు హైదరాబాద్‌కు బదిలీ

- స్వతంత్రంగా, నిష్పాక్షికంగా దర్యాప్తు : సుప్రీం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణను ఆంధ్రప్రదేశ్ (కడప) నుంచి హైదరాబాద్ స్పెషల్ సిబిఐ కోర్టుకు బదిలీ చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. తన తండ్రి హత్య కేసు విచారణ మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని వివేకానందరెడ్డి కుమార్తె సునీతా నర్రెడ్డి ఈ ఏడాది ఏప్రిల్‌లో దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ ఎంఎం సుందరేష్‌లతో కూడిన ధర్మాసనం అక్టోబర్ 19న వాదనలు ముగించి, తీర్పును రిజర్వు చేసింది. తీర్పును జస్టిస్ ఎంఆర్ షా మంగళవారం ప్రకటించారు. వివేకానంద రెడ్డి కుమార్తె, భార్య కేసు విచారణపై అసంతృప్తితో ఉన్నారని, వారి ప్రాథమిక హక్కులను పరిగణలోకి తీసుకున్నామని తెలిపారు. ఇలాంటి పరిస్థితి రావడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. "వాస్తవాలు, పరిస్థితులను పరిగణనలోకి తసుకుంటే నిష్పక్షపాత విచారణ జరగకపోవచ్చు. తదుపరి దర్యాప్తు స్వతంత్రంగా, న్యాయబద్ధంగా జరగకపోవచ్చు. హత్యకు పెద్ద కుట్ర జరిగిందని పిటిషనర్లు భయపడుతున్నారు. హత్య జరిగిన ప్రదేశంలో సాక్ష్యాధారాలను ధ్వంసం చేశారు. పిటిషనర్లు హత్యకు గురైన వారి భార్యా, కుమార్తె అయినందున బాధితురాలిగా న్యాయం పొందే ప్రాథమిక హక్కు ఉంది. న్యాయం జరగడమే కాకుండా, అది జరిగేలా చూడాల్సిన అవసరం ఉంది. ఈ పరిస్థితుల్లో కేసులో పెద్ద కుట్ర, సాక్ష్యాల ధ్వంసంపై విచారణ, ఇతర దర్యాప్తును ఏపిలో కాకుండా వేరే రాష్ట్రానికి బదిలీ చేయడానికి తగిన కేసు అని మేము అభిప్రాయ పడుతున్నాం" అని తెలిపారు. విచారణ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగకపోతే, న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం ప్రమాదంలో పడుతోంది. విచారణ సమయంలో పెద్ద సంఖ్యలో సాక్షులను విచారించి, ఆ సాక్షులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలంటే, కేసు విచారణను హైదరాబాద్ సిబిఐ స్పెషల్ కోర్టుకు బదిలీ చేయాలని అభిప్రాయపడుతున్నాం" అని పేర్కొన్నారు. కేసుకు సంబంధించిన అన్ని పత్రాలు, ఛార్జిషీట్, అనుబంధ ఛార్జిషీట్ హైదరాబాద్ సిబిఐ కోర్టుకు బదిలీ చేయాలని ధర్మాసనం ఆదేశించింది. వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి భారీ కుట్ర, సాక్ష్యాధారాల ధ్వంసంపై తదుపరి దర్యాప్తును త్వరగా పూర్తి చేయాలని, విచారణ స్వతంత్రంగా, నిష్పాక్షికంగా చేయాలని ఆదేశించింది. 2019 మార్చిలో కడపలోని తన నివాసంలో వివేకానంద రెడ్డిని కత్తితో పొడిచి హత్య చేశారు. 2020లో ఈ హత్య కేసు దర్యాప్తు సిబిఐకి బదిలీ అయినా, సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా జరగడం లేదు కనుక కేసు విచారణను మరొక రాష్ట్రానికి బదిలీ చేయాలని వివేకా కుమార్తె సునీత సుప్రీం కోర్టును ఆశ్రయించారు.



ప్రి క్వార్టర్స్‌కు నెదర్లాండ్స్, సెనెగల్

- ఖతార్, ఈక్వెడార్ ఔట్..
- గ్రూప్-ఏ నుంచి నాకౌట్ బెర్తులు ఖరారు

లోపలి పేజీలో..

తగ్గదేలే...!

వివాదాస్పదమౌతున్న కేంద్ర ప్రభుత్వ పెట్రో విధానం

పది నెలల కనిష్టానికి క్రూడ్ ఆయిల్ ధరలు

కార్పొరేట్ల లాభాలే ముఖ్యమంటున్న సర్కారు

దిగుమతయ్యే క్రూడాయిల్ సగటు ధర

నెల	బ్యారెల్ ధర డాలర్లలో
జనవరి	84.67
ఫిబ్రవరి	94.07
మార్చి	112.87
ఏప్రిల్	102.97
మే	109.51
జూన్	116.01
జులై	105.49
ఆగస్టు	97.40
సెప్టెంబర్	90.71
అక్టోబర్	91.70
నవంబర్	88.66

30 రోజుల సగటు ధరను ఆ నెల ధరగా పేర్కొనడమైనది.
ఆధారం : పెట్రోలియం ప్లానింగ్ అండ్ ఎనాలిసిస్ సెల్

న్యూ ఢిల్లీ : దేశంలో ధరలు పెరగడానికి అంతర్జాతీయ మార్కెట్ ధరలను కేంద్ర ప్రభుత్వం సాకుగా చూపుతున్న సంగతి తెలిసిందే. ఆర్థిక సంక్షోభం, ద్రవ్యోల్బణం, అమెరికాలో వడ్డీ రేట్లు పెరగడం, డాలర్ బలపడటమంటూ అనేక కారణాలు చెబుతూ సామాన్యుడి నడ్డి విరగకొడుతున్న కేంద్ర ప్రభుత్వం పెట్రో ధరల విషయంలో మాత్రం దానికి భిన్నంగా వ్యవహరిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా తగ్గుతున్నా దాని ప్రయోజనాలను సామాన్యులకు అందకుండా చేస్తోంది. ఒకటి, రెండూ కాదు దాదాపు ఏడాది నుండి క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతూనే ఉన్నాయి. తాజాగా పదినెలల కనిష్టానికి చేరాయి. అధికారిక సమాచారం ప్రకారం ఈ ఏడాది మార్చిలో బ్యారెల్ (159 లీటర్లు) ధర 112.87 డాలర్లుగా గా ఉండగా, నవంబర్‌కు 88.66 డాలర్లకు పడిపోయింది. ఈ స్థాయిలో ధర పతనం అయినప్పటికీ సామాన్య ప్రజలకు పది రూపాయల ప్రయోజనం కూడా ఇవ్వడానికి కేంద్రం సిద్ధపడటం లేదు. 'మరికొంత కాలం ధరలు ఇలానే ఉంటాయి...' అని ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు బహిరంగంగానే చెబుతున్నారు. దీంతో కేంద్రం వైఖరి వివాదాస్పదంగా మారుతోంది.

అంతర్జాతీయంగా ఇలా ..

ఆర్థిక వ్యవస్థ మంద గమనం భయాలు కొంత కాలంగా ప్రపంచాన్ని వెంటాడుతున్న సంగతి తెలిసిందే. ఫలితంగా ఆగస్టు నుండి క్రూడ్ ఆయిల్ ధరలు ఎంతో కొంత తగ్గుతూనే ఉన్నాయి. జులైలో బ్యారెల్ ధర 105.49 డాలర్లగా ఉండగా, ఆగస్టులో రూ. 97.40కి,. సెప్టెంబర్‌లో రూ. 90.71కి తగ్గింది. అక్టోబర్‌లో స్వల్పంగా పెరిగి 91.70కి స్వల్పంగా పెరిగినప్పటికీ నవంబర్‌లో 88.66 డాలర్లకు పడిపోయింది. ఇది ఈ ఏడాది జనవరి నెలలో ఉన్నధరలతో దాదాపు సమానం. చైనాలో కరోనా కేసులు పెరుగుతుండటం ఈ స్థాయి ధరల పతనానికి కారణంగా చెబుతున్నారు. కేసులు ఇదే మాదిరి కొనసాగితే చైనా ఆర్థిక వ్యవస్థతో పాటు, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ మీద ప్రతికూల ప్రభావం ఉంటుందన్న అంచనాలు ఈ పరిస్థితికి కారణం.

దేశంలో ఎందుకు తగ్గడం లేదు?

పెట్రోల్, డీజిల్ రిటల్ ధరలో సగం కన్న ఎక్కువ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నులేనన్న విషయం తెలిసిందే. ఎక్సైజ్ సుంకం ద్వారానే కేంద్ర ఖజానాకు లక్షల కోట్లు సమకూరుతున్నాయి. సెస్‌లు దానికి అదనం. కాగా పెట్టుబడిదారీ ఆర్థిక సూత్రాల ప్రకారం అయితే, అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గడంతో, రిటైల్ మార్కెట్‌లోనూ తగ్గాలి. కానీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరితో మరి కొంత కాలం రిటైల్ షాపుల వద్ద భారీ ధరలు కొనసాగనున్నాయి. ఆలోగా అంతర్జాతీయంగా ధరలు పెరిగితే ఇక్కడ కూడా పెరుగుతాయి. ఈ పరిస్థితిపై పెట్రోలియం శాఖ అధికారులు స్పందిస్తూ ' రిటైల్ మార్కెట్‌లో ధరలు తగ్గించడానికి ముందే ఆయిల్ కంపెనీలు సంపాదించుకోవాల్సిఉంది. ఈ ఏడాది ప్రారంభంలో అంతర్జాతీయంగా ధరలు పెరిగినా మన దేశంలో ఆయిల్ కంపెనీలు అప్పట్లో ధరలు పెంచలేదు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ నష్టాన్ని ఆ సంస్థలు భర్తీ చేసుకునేలా చూడాలి. అదే సమయంలో ధరల తగ్గుదల దీర్ఘకాలం కొనసాగుతుందా, లేదా అన్న అంశాన్ని పరిశీలించాలి' అని చెప్పారు. అయితే, కంపెనీలు నష్టపోయిన మొత్తాన్ని జులై, ఆగస్టు నెలలకే కంపెనీలు భర్తీ చేసుకుని ఉంటాయన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. అయినా, అధికారులు చెబుతున్న ఈ విషయాలను పరిగణలోకి తీసుకుంటే పెట్రో ధరలు ఇప్పుడప్పుడే తగ్గే అవకాశం లేదని స్పష్టమౌతోంది.

సిఎస్‌గా జవహర్‌రెడ్డి

- సిఎం సిఇఓగా సమీర్‌శర్మ
- సిఎంఓకు పూనం మాలకొండయ్య
- విద్యాశాఖకు ప్రవీణ్‌ప్రకాష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జవహర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం నాటితో ప్రస్తుత సిఎస్ సమీర్‌శర్మ పదవీకాలం ముగియనుండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. 1990వ బ్యాచ్ ఐఎఎస్ అధికారి అయిన జవహర్‌రెడ్డి ఇప్పటివరకు ప్రభుత్వంలో అనేక కీలక బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం సిఎంకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగానూ వ్యవహరిస్తున్నారు. అంతకు ముందు టిటిడి ఇఓగా బాధ్యతలు నిర్వహించారు. సమీర్‌శర్మ పదవీ విరమణ చేసిన వెంటనే జవహర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. పదవీ విరమణ అనంతరం సమీర్‌శర్మను సిఎం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఓ)గా నియమించారు. ఇప్పటివరకు ఈ పోస్టు లేదు. ప్రస్తుతం కొత్తగా సృష్టించారు. సిఎంకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా మరో సీనియర్ అధికారి పూనం మాలకొండయ్యను నియమించారు. వ్యవసాయశాఖ ప్రధాన కార్యదర్శిగా మధుసూదనరెడ్డి, కమిషనర్‌గా రాహుల్‌పాండేను నియమించారు పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిగా ప్రవీణ్‌ప్రకాష్, రోడ్లు భవనాలశాఖ ముఖ్యకార్యదర్శిగా పి.ఎస్.ప్రద్యుమ్న నియమితులయ్యారు. పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న బుడితి రాజశేఖర్‌ను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ప్రణాళిక శాఖ కార్యదర్శి విజయకుమార్ కూడా బుధవారమే రిటైర్ అవుతున్నారు. ఆయన్ను ప్లానింగ్ సొసైటీ సిఇఓగా నియమించనున్నట్లు తెలిసింది.

యువత మద్దతుతో బలోపేతం

- ఎఐఎల్ఆర్ఎస్ఎ సభలో రైల్వే బోర్డు సభ్యులు వాసుదేవ్ ఆచార్య
- ఉద్యోగుల హక్కుల సాధన కోసం కలిసికట్టుగా పోరాటం
- నేడు నూతన కమిటీ ఎన్నిక

లోపలి పేజీలో..

ఎన్నికల విధులకు టీచర్లు దూరం

బోధనేతర పనులకు మినహాయింపు అంటూ జీఓ జారీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని టీచర్లను బోధనేతర విధుల నుంచి తప్పిస్తూ పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుడితి రాజశేఖర్ మంగళవారంనాడు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో నిర్బంధ విద్యాహక్కు చట్టంలోని కొన్ని నిబంధనలు సవరిస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇకపై టీచర్లు విద్యా బోధనపైనే దష్టిసారించాలని ఈ ఉత్తర్వుల్లో ప్రభుత్వం సూచించింది. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే టీచర్ల సేవలను వినియోగించుకుంటామని తెలిపారు. వర్చువల్ క్యాబినెట్ ద్వారా ఈ సవరణకు రాష్ట్రప్రభుత్వం కూడా ఆమోదం తెలిపింది. బోధనేతర విధులనుంచి మినహాయింపు పేరిట ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి తొలగించడమే ప్రభుత్వ అసలు లక్ష్యమని పలువురు అభిప్రాయపడుతున్నారు. పిఆర్‌సి, సిపిఎస్ లాంటి కీలకాంశాల్లో ప్రభుత్వం టీచర్ల డిమాండ్‌లను నెరవేర్చకపోగా ఫేషియల్ అటెండెన్స్ వంటి కొత్త విధానాన్ని రుద్దుతోంది. టీచర్లపై పోలీసుల నిర్బంధం కూడా ఉద్యోగ, ఉపాధ్యాయులపై పెరిగింది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు ఎన్నికల విధుల్లో వుంటే ప్రభుత్వానికి ప్రతికూల ప్రభావముంటుందని అధికారపార్టీ అంచనా మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు బావిస్తున్నారు. దేశవ్యాప్తంగా జనగణన, ఎన్నికల విధుల్లో ఉపాద్యాయులు పనిచేయడం సర్వసాధారణమే అయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఉపాధ్యాయులను ఉద్దేశపూర్వకంగా ఎన్నికల విధులకు దూరం చేసేందుకు ఈ ఉత్తర్వులను జారీ చేసినట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు.

పల్నాడు జిల్లా దాచేపల్లిలో ఉపాధ్యాయులకు నోటీసులు ఇస్తున్న పోలీసు

- వార్త లోపలి పేజీలో

నాలుగేళ్లలో రూ.10 వేల కోట్ల ఎలక్టోరల్ బాండ్లు

- ముంబయి నుంచే భారీగా విరాళాలు
- ఆర్‌టిఐ దరఖాస్తుకు ఎస్‌బిఐ సమాధానం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎన్నికల బాండ్ల పథకం మొదలైనప్పటి (మార్చి 2018) నుంచి ఇప్పటివరకూ జరిగిన అమ్మకాల్లో అత్యధికం ముంబయి నుంచి జరిగాయని ఎస్‌బిఐ వెల్లడించింది. ముంబయి తర్వాత బాండ్ల అమ్మకాలు ఎక్కువగా కోల్‌కతా, హైదరాబాద్, న్యూఢిల్లీ, చెన్నై నగరాల్లో చోటుచేసుకున్నాయని, ఈ ఐదు నగరాల నుంచి బాండ్ల పథకం ద్వారా రూ.10,791 కోట్ల విరాళాలు సమకూరినట్టు ఎస్‌బిఐ తెలిపింది. ఇందులోని 62 శాతం మొత్తం న్యూఢిల్లీలోని ఎస్‌బిఐ ప్రధాన శాఖ నుంచి ఆయా రాజకీయ పార్టీలు నగదుగా మార్చుకున్నాయి. సామాజిక కార్యకర్త లోకేశ్ బాత్రా దాఖలు చేసిన ఆర్‌టిఐ దరఖాస్తుకు ఎస్‌బిఐపై గణాంకాలు విడుదల చేసింది. దీనికి సంబంధించి మరికొన్ని వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అమ్ముడైన బాండ్లలో 65శాతం ముంబయి, కోల్‌కతా, హైదరాబాద్ ఎస్‌బిఐ బ్రాంచ్‌ల వద్ద నుంచి ఉన్నాయి. దేశవ్యాప్తంగా రాష్ట్ర రాజధానులు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని ముఖ్య నగరాల్లోని ఎస్‌బిఐ శాఖల వద్ద మాత్రమే ఈ బాండ్ల అమ్మకాల్ని కేంద్రం చేపట్టింది. 17 శాఖల నుంచి రూ.10,791 కోట్లు వసూలయ్యాయని నవంబర్ 23న విడుదల చేసిన సమాచారంలో ఎస్‌బిఐ తెలిపింది. ముంబయి నుంచి రూ.2742.12 కోట్లు, న్యూఢిల్లీలో రూ.1519 కోట్లు, కోల్‌కతాలో రూ.2387.71 కోట్లు, హైదరాబాద్‌లో రూ.1885.35 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లు అమ్ముడయ్యాయి. న్యూఢిల్లీ బ్రాంచ్‌లో బాండ్లను నగదుగా మార్చుకున్న మొత్తం రూ.6748.97 కోట్లు. హైదరాబాద్‌లో రూ.1384 కోట్లు, కోల్‌కతాలో రూ.1012.98 కోట్ల విలువైన బాండ్లను రాజకీయ పార్టీలు నగదు రూపంలో మార్చుకున్నాయి. ఈ ఏడాది నవంబర్ 9 నుంచి నవంబర్ 15 వరకు కేంద్రం 23వ విడత బాండ్లను విక్రయాన్ని చేపట్టడం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.

ఆరబోతకు అవస్థలు

- తేమ శాతం ని'బంధనాలు'తో తప్పని కష్టాలు
- వారం రోజులు ఆరబెడితేనే ధాన్యం కొనుగోలు

లోపలి పేజీలో..

వారి త్యాగాలకు గుర్తింపేది?

- స్వాతంత్ర్య పోరాట యోధుల ప్రొఫైల్స్‌తో 'లాస్ట్ హీరోస్' పుస్తకం
- జీవించివున్న వారికి కేంద్రం సరైన గౌరవం, గుర్తింపు ఇవ్వలేదు..: పి.సాయినాథ్

వ్యాక్సిన్ మరణాలకు బాధ్యత వహించం

- పరిహారం చెల్లించం : సుప్రీంలో కేంద్రం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కోవిడ్-19 వ్యాక్సినేషన్ నిర్వహణ వల్ల సంభవించే మరణాలకు ప్రభుత్వం బాధ్యత వహించదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. పరిహారం చెల్లించే బాధ్యత ప్రభుత్వానికి లేదని తెలిపింది. కోవిషీల్డ్ వ్యాక్సిన్ దుష్ప్రభావాల కారణంగా మరణించిన ఇద్దరు బాలికల తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. వ్యాక్సినేషన్ ప్రోగ్రామ్ కింద వాడుకలో ఉన్న వ్యాక్సిన్లు మూడు సంస్థలు తయారు చేశాయని తెలిపింది. టీకాల వాడకం ప్రతికూల ప్రభావాల కారణంగా సంభవించే అత్యంత అరుదైన మరణాల కోసం పరిహారం అందించడానికి ప్రభుత్వాన్ని బాధ్యులుగా చేయడం చట్టబద్ధంగా నిలవదని పేర్కొంది. వ్యాక్సిన్ లబ్ధిదారులు టీకా గురించి మరింత సమాచారం టీకా సైట్‌లో లేదా ఆరోగ్య కార్యకర్తలు, వైద్యుల నుంచి తెలుసుకోవచ్చని తెలిపింది.

వైఎస్ షర్మిల అరెస్టు

బెయిల్ మంజూరు చేసిన నాంపల్లి కోర్టు

డ్రైవింగ్ సీట్‌లో ఉన్న షర్మిలను కారు సహా క్రేన్‌తో స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వరంగల్ జిల్లా నర్సంపేటలో తమ వాహనాలపై టిఆర్ఎస్ నాయకుల దాడికి నిరసనగా ప్రగతి భవన్ ముట్టడికి మంగళవారం బయలుదేరిన వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పోలీసులు పంజాగుట్ట చౌరస్తా వద్ద అడ్డుకున్నారు. తీవ్ర ఉద్రిక్తతల నడుమ ఆమెను ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ ఎఫ్ఐఆర్ సిద్ధం చేసి అరెస్ట్ చూపించి వైద్యపరీక్షల నిమిత్తం ఎస్ఆర్ నగర్ ప్రభుత్వాస్పత్రికు తరలించారు. అనంతరం రాత్రి ఎనిమిది గంటల సమయంలో ఆమెతోపాటు మరో ఏడుగురు వైఎస్ఆర్‌టిపి నాయకులను నాంపల్లిలోని 14వ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చారు. వారికి రిమాండ్ విధించాలని కోరారు. పోలీసుల విజ్ఞప్తిని కోర్టు తోసిపుచ్చింది. షర్మిలతోపాటు మిగిలిన వారికీ బెయిల్ మంజూరు చేసింది. అరెస్టుకు ముందు వరంగల్‌లో టిఆర్ఎస్ కార్యకర్తలు సోమవారం చేసిన దాడిలో ధ్వంసమైన కారును స్వయంగా నడుపుకుంటూ వైఎస్ షర్మిల మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో సోమాజిగూడ నుంచి ప్రగతి భవన్‌కు బయలుదేరారు. భారీ సంఖ్యలో వైఎస్ఆర్‌టిపి కార్యకర్తలు ఆమెను అనుకరించారు. పంజాగుట్ట చౌరస్తా వద్ద షర్మిల వాహనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ముందుకు వెళ్లడానికి అనుమతించలేదని తేల్చిచెప్పారు. కారు దిగేందుకు షర్మిల అంగీకరించలేదు. ఆమె డ్రైవింగ్ సీట్లో ఉండగానే పోలీసు క్రేన్ వాహనంతో కారును లిఫ్ట్ చేసి ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్‌కు పోలీసులు తరలించారు. ఈ సందర్భంలో వారికి, వైఎస్ఆర్‌టిపి కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. పోలీసుల వైఖరికి నిరసనగా కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగడంతో పంజాగుట్ట-రాజ్‌భవన్ రోడ్డులో ట్రాఫిక్ స్తంభించింది. షర్మిలకు సంఘీభావం తెలిపేందుకు వస్తున్న ఆమె తల్లి వైఎస్.విజయమ్మను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో, వారిపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. విమర్శిస్తే బదులివ్వాలి కానీ దాడులు చేస్తారా? అని టిఆర్ఎస్‌వారిని ప్రశ్నించారు.

పాదయాత్రకు హైకోర్టు అనుమతి

తన పాదయాత్రకు అనుమతి రద్దు చేస్తూ వరంగల్ పోలీసులు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టును షర్మిల ఆశ్రయించారు. దీంతో, పాదయాత్రకు అనుమతివ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. రెచ్చగొట్టే ప్రసంగాలు చేయవద్దని షర్మిలకు సూచించింది.

వారిద్దరి వద్దే 30% సంపద

- ఫోర్బ్స్ ఇండియా-100 జాబితా వెల్లడి
- కుబేరుల్లో అదానీ టాప్ రెండో స్థానంలో అంబానీ

ముంబయి : అధిక ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో దేశ ప్రజల ఆదాయాలు పడిపోతుంటే.. కార్పొరేట్ల సంపద మాత్రం వేల కోట్లు పెరుగుతూ పోతోంది. అమెరికాకు చెందిన ఫోర్బ్స్ మాగజైన్ భారత్‌లోని వంద మంది సంపన్నుల జాబితా-2022ను మంగళవారం విడుదల చేసింది. ఈ ఏడాది వీరి సంపద రూ.2 లక్షల కోట్లు (25 బిలియన్ డాలర్లు) పెరిగి మొత్తంగా 800 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.65.32 లక్షల కోట్లు)కు చేరిందని ఫోర్బ్స్ తెలిపింది. ఆ 100 మంది టాప్ సంపన్నుల వద్ద ఉన్న సొమ్ములో 30 శాతం అదానీ, అంబానీ వద్దే పోగు పడింది. ద్రవ్యోల్బణం పెరుగుతున్నప్పటికీ.. రూపాయి విలువ, స్టాక్ మార్కెట్లు పడిపోతున్నప్పటికీ, ఆర్థిక మాందగమనం చోటు చేసుకుంటుందనే రిపోర్టుల మధ్య సంపన్నుల ఆదాయం పెరగడం విశేషం. అదానీ రూ.12.2 లక్షల కోట్ల సంపదతో తొలి స్థానంలో నిలిచారు. అదాని సంపద ఈ ఒక్క ఏడాదిలోనే రెట్టింపైందని ఫోర్బ్స్ తెలిపింది. ముకేష్ అంబానీ రూ.7.18 లక్షల కోట్లతో రెండో స్థానంలో నిలిచారు. వీరిద్దరి దరిదాపుల్లో మరెవరూ లేరు. ఈ జాబితాలో తొలి సారి నైకా ఫ్యాషన్స్ ఫౌండర్ ఫల్గుణీ నాయర్ చోటు దక్కించుకున్నారు. పేటియం సిఇఓ విజయ్ శేఖర్ శర్మ ఈ జాబితాలో లేకుండా పోయారు.

స్థానం	పేరు	సంపద (లక్షల కోట్లలో)
1.	గౌతమ్ అదానీ	రూ.12.2
2.	ముకేష్ అంబానీ	రూ.7.18
3.	రాధాకృష్ణ దమానీ	రూ.2.23
4.	సైరస్ పూనావాలా	రూ.1.74
5.	శివ్ నాడార్	రూ.1.73
6.	సావిత్రి జిందాల్	రూ.1.32
7.	దిలీప్ సంఘ్వీ	రూ.1.25
8.	హిందుజా సోదరులు	రూ.1.23
9.	కుమార మంగళం బిర్లా	రూ.1.21
10.	బజాజ్ ఫ్యామిలీ	రూ.1.18

రైల్వే కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- రైల్వే ఎడిఆర్ఎంకు వాసుదేవ్ ఆచార్య వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైల్వే కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, చిన్న చిన్న కారణాలు సాకుగా చూపుతూ వారిని ఉద్యోగాలనుంచి తొలగించడం తగదని రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ వాసుదేవ్ ఆచార్య పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు, పిఎఫ్, సెలవులు, బోనస్‌లు సక్రమంగా ఇచ్చేందుకు రైల్వే యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు మంగళవారం విజయవాడ రైల్వే ఎడిఆర్ఎం శ్రీకాంత్‌కు వినతి పత్రం అందజేశారు. ఎడిఆర్ఎంను కలిసిన వారిలో వివిఎల్ నరసింహులు, వై.ఆదిలక్ష్మి, కేదారలక్ష్మి ఉన్నారు. డిఆర్ఎం అందుబాటులో లేక పోవడంతో వినతి పత్రాన్ని ఎడిఆర్ఎంకు అందజేశారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

ధర్నాకు అనుమతి ఇచ్చి కేసులు పెట్టడం తగదు

యుటిఎఫ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉద్యోగ, ఉపాధ్యాయ ఆర్థిక సమస్యలు పరిష్కరించాలని 30వ తేదీన యుటిఎఫ్ నిర్వహించనున్న ధర్నాకు అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి అన్ని జిల్లాల్లో యుటిఎఫ్ కార్యకర్తలపై కేసులు పెట్టడం తగదని సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నక్కా వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్.ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. మినహాయించుకున్న సేవింగ్స్‌ను లోను రూపంలో ఇవ్వాలని దరఖాస్తు చేసుకుంటే ఇవ్వడం లేదని, ప్రతిపాదనలనూ ఆమోదించడం లేదని తెలిపారు. కనీసం ఉపాధ్యాయులతో చర్చించడానికి సిద్ధపడకపోవడం ఏ మాత్రం ప్రజాస్వామ్యయుతంగా లేదని వారు తెలిపారు. ఉపాధ్యాయుల ఇళ్లకు వెళ్లి బైండోవర్ కేసులు పెట్టడం, పాఠశాలలకు వెళ్లి నోటీసులు ఇవ్వడం సరైన విధానం కాదని, ఉపాధ్యాయులను నిర్బంధించడం తగదని పేర్కొన్నారు. వెంటనే కేసులు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యుటిఎఫ్ చేసే పోరాటానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు.

చేనేత కార్మికుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్ (సత్యసాయి జిల్లా)

జగదీశ్ (ఫైల్‌ఫొటో)

అప్పుల బాధ తాళలేక యువ చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ధర్మవరం పట్టణం కొత్తపేటకు చెందిన చింతా శ్రీనివాసులు కుమారుడు జగదీశ్(23)తన సొంత మగ్గంపై చీరలు నేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కరోనా నేపథ్యంలో పనులు లేకపోవడంతో పాటు చీరలకు గిట్టుబాటు ధరలు తగ్గాయి. ఈ నేపథ్యంలో కుటుంబ అవసరాలు, మగ్గం నిర్వహణ నిమిత్తం రూ.ఐదు లక్షల వరకు అప్పులు చేశారు. వీటికి వడ్డీలు పెరగడం, చీరలకు గిరాకీ లేకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యేవారు. వీటికి తోడు జగదీశ్ తండ్రి అనారోగ్యం పాలయ్యారు. వైద్యం ఖర్చులు, కుటుంబపోషణ, రుణదాతల ఒత్తిడి తాళలేక ఇంట్లోనే జగదీశ్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధిహామీ వేతనాల చెల్లింపుల కోసం రూ.386.61కోట్లు

కోన శశిధర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఉపాధిహామీ వేతనాల చెల్లింపుల కోసం ఆరో విడత కింద రూ.368.81 కోట్లను మంజూరు చేసిందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనరు కోన శశిధర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు మెదటి విడతగా రూ.929.20 కోట్లు, రెండో విడతలో రూ.228.91 కోట్లు, మూడో విడతలో రూ.670.58 కోట్లు. నాలుగో విడతలో రూ.1769.29 కోట్లు, ఐదో విడతలో రూ.77.11కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. మొత్తం మీద ఇప్పటి వరకు రూ.3426.49 కోట్లు రోజు వారీ వేతన ఎఫ్‌టిఓల అప్‌లోడ్ ఆధారంగా నేరుగా వేతనదారుల ఖాతాలకు జమయ్యాయని తెలిపారు. మిగిలిన మొత్తాలు త్వరలోనే వేతన ఖాతాదారులకు జమ అవుతాయని కమిషనరు కోన శశిధర్ పేర్కొన్నారు.

యువత మద్దతుతో బలోపేతం

- ఎఐఎల్ఆర్ఎస్ఎ సభలో రైల్వే బోర్డు సభ్యులు వాసుదేవ్ ఆచార్య
- ఉద్యోగుల హక్కుల సాధన కోసం కలిసికట్టుగా పోరాటం
- నేడు ఎఐఎల్ఆర్ఎస్ఎ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైల్వేలను మోడీ ప్రభుత్వం ప్రైవేటుకు కట్టబెడుతూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ (ఎఐఎల్ఆర్ఎస్) చేస్తున్న పోరాటానికి యువత మద్దతునివ్వాలని రైల్వేస్టాండింగ్ కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపి వాసుదేవ్ ఆచార్య పిలుపునిచ్చారు. రైల్వేలు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం జాతీయ విధానానికి వ్యతిరేకమన్నారు. పాలసీల పేరుతో కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారని, కొత్తగా నాయకత్వ బాధ్యతలు స్వీకరించనున్న యువ నాయకత్వం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేయాలని సూచించారు. రైల్వేలో ఉద్యోగుల హక్కులను కాపాడుకోవడంతోపాటు ఎఐఎల్ఆర్ఎస్ఎ బలోపేతానికి యువలోకో పైలట్లు కృషి చేయాలన్నారు విజయవాడ ఎంబివికెలో మంగళవారం ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ ఆలిండియా 23వ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్‌లో భాగంగా ప్రతినిధుల సభ జరిగింది. ఈ సభ నిర్వహణకు ప్రిసీడియం సభ్యులుగా ఎఐఎల్ఆర్ఎస్ఎ జాతీయ అధ్యక్షుడు ఎల్.మోనీ, ఎన్‌బి.దత్త, టి.హనుమయ్యను నియమించారు. సభలో వాసుదేవ్ ఆచార్య మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధన కోసం కార్మికులందరూ కలిసి కట్టుగా పోరాటాన్ని ఉధృతం చేయాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన జాతీయ అధ్యక్షుడు ఎల్ మోనీ మాట్లాడుతూ తమ హయాంలో దేశంలో ఆర్గనైజేషన్ బలోపేతానికి కృషి చేశామన్నారు. సెక్రటరీ జనరల్ ఎంఎన్ ప్రసాద్, జెఎస్ టంక్ కార్యదర్శి నివేదికను, కెసి జేమ్స్ ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఎంఎన్ ప్రసాద్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 98 వేల మంది లోకోలు ఉండగా ఇందులో ఎఐఎల్ఆర్ఎస్ఎకు 50వేల మంది సభ్యత్వం కలిగి ఉందని, నూతన కమిటీ సభ్యత్వం 75 వేలకు పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. స్వాడ్ పేరుతో ఉద్యోగాల నుంచి తొలగించిన లోకోలను తిరిగి ఉద్యోగంలోకి తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేశామన్నారు. లోకోమోటివ్స్‌లో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, మహిళలకు రన్నింగ్ రూముల్లో వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేసే కార్యక్రమాలు ధర్నా, ఉపవాస దీక్షలు, మానవ హారాల పద్ధతుల్లో చేయాలన్నారు. బుధవారం జరిగే యూనియన్ ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ అధికారిని కూడా నియమించినట్లు తెలిపారు. జాతీయ మహాసభల్లో చేసిన ముసాయిదా తీర్మానాన్ని ప్రధాన మంత్రి, రైల్వే బోర్డుకు ఇస్తామని పేర్కొన్నారు. రైల్వేలు ప్రైవేటీకరణ అయితే జర్నలిస్టులు, వికలాంగులు, పద్మ అవార్డు గ్రహీతలు, క్రీడాకారులకు ఇచ్చే రాయితీలు రద్దవుతాయన్నారు.

ఉపాధ్యాయులపై ప్రభుత్వ నిర్బంధం

- ముందస్తు అక్రమ అరెస్టులు, బైండోవర్ కేసులు
- విజయవాడ ధర్నాకు వెళ్లవద్దంటూ నోటీసులు

కర్నూలులో గృహ నిర్బంధంలో ఉన్న యుటిఎఫ్ రాష్ట్ర సహా అధ్యక్షుడు కె.సురేష్‌కుమార్

ప్రజాశక్తి- యంత్రాంగం

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు బకాయిలు విడుదల చేయాలని కోరుతూ విజయవాడలో ధర్నా చౌక్ వద్ద బుధవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర స్థాయి ధర్నాకు వెళ్లనీయకుండా ఉపాధ్యాయులపై ప్రభుత్వం మంగళవారం నుంచే నిర్బంధం ప్రయోగించింది. పలువురు యుటిఎఫ్ నాయకులను, ఉపాధ్యాయులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బైండోవర్ కేసులు పెట్టారు. విజయవాడ వెళ్లవద్దంటూ పలువురికి నోటీసులు ఇచ్చారు. ధర్నాకు అన్ని అనుమతులూ ఉన్నా అక్రమ అరెస్టులకు పాల్పడడం అప్రజాస్వామికమని యుటిఎఫ్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరంలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

యుటిఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి కిరణ్, కోశాధికారి అంబేద్కర్‌లను గృహ నిర్బంధం చేశారు. యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి చినబ్బాయ్‌కు ఫోన్ చేసి స్టేషన్‌కు రావాలని పోలీసులు ఆదేశించారు. పలువురు యుటిఎఫ్ నాయకులను గృహనిర్బంధంలో ఉంచారు. పల్నాడు జిల్లా వినుకొండ, సత్తెనపల్లి, దాచేపల్లి, గురజాల ప్రాంతీయ కేంద్రాల్లోని పలువురు ఉపాధ్యాయులకు నోటీసులు ఇచ్చారు. నోటీసు అందుకున్న వారిలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు ఉన్నారు. విజయవాడకు వెళ్తున్న యుటిఎఫ్ రాష్ట్ర సహ అధ్యక్షుడు కె.సురేష్‌కుమార్‌ను కర్నూలు మూడో పట్టణ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జె.ఎలప్పను అరెస్టు చేసి స్టేషన్‌లో నిర్బంధించారు. జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో పలువురి నాయకులను అరెస్టు చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో కూడా పోలీసులు అరెస్టులకు పాల్పడ్డారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మురళీమోహనరావుతో పలువురిని అరెస్టు చేసి పోలీస్ స్టేషనుకు తరలించారు. సాయంత్రం విజయవాడకు వెళ్లే అన్ని ప్రైవేటు బస్ సర్వీసుల సమయం ముగిసిన తరువాత వారిని విడిచిపెట్టారు. ధర్నాకు వెళ్లవద్దంటూ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మజ్జి పైడిరాజుకు నోటీసు ఇచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజుకు కడప పోలీసులు నోటీసులు అందించారు.

మరింత సంక్షేమం?

- నేటి నుండి బడ్జెట్ కసరత్తు
- కొత్త పథకాలతో శాఖలు సిద్ధం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

నేటి నుంచి రాష్ట్ర బడ్జెట్ కసరత్తు సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ బడ్జెట్ పూర్తిగా ఎన్నికల బడ్జెట్‌గా రూపొందనుందని సమాచారం. ఇప్పటి వరకు వివిధ శాఖలకు కేటాయించిన మొత్తాన్ని సంక్షేమ కార్యక్రమాలకు మళ్లించారన్న విమర్శలు వస్తున్న సంగతి తెలిసిందే. తాజా బడ్జెట్‌లో అధికారికంగానే భారీ నిధులను సంక్షేమానికి ఖర్చు చేసేలా ప్రతిపాదించనున్నారని సమాచారం. నేడు ఉద్యోగ విరమణ చేయనున్న సమీర్‌శర్మ బడ్జెట్ కసరత్తు సమావేశాలను ప్రారంభించనుండగా, కొత్త సిఎస్‌గా బాధ్యతలు స్వీకరించనున్న జవహర్‌రెడ్డి కొనసాగించనున్నారు. మరికొన్ని పథకాలను కూడా కొత్తగా ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. ఇప్పుడున్న పథకాలకు ఇవి అదనంగా కొనసాగుతాయని తెలిసింది. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలుకానీ హామీలకు కూడా తాజా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని సమాచారం. పింఛన్లను రెండు వేల నుంచి మూడు వేల రూపాయలకు పెంచుతామన్న హామీని ఈ బడ్జెట్‌లోనే పూర్తి చేస్తారని చెబుతున్నారు. 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీలు ఇచ్చి ఇంకా అమలు కానివి గుర్తించి, వాటికి నిధులు కేటాయించే విధంగా కూడా చర్యలు ఉంటాయని సమాచారం. దీనిపైనా బడ్జెట్ కసరత్తు సమావేశాల్లో నిర్ణయాత్మక చర్చ ఉంటుందని తెలుస్తోంది. అలాగే ఆదాయం పెరగకుండా, ఖర్చులు మాత్రం గణనీయంగా పెరుగుతున్న తరుణంలో అదనపు ఆదాయ మార్గాలపై సమీక్ష జరగనుంది. కొత్త పన్నులు ఉండవని, పన్నేతర ఆదాయంపైనే నిర్ణయాలు ఉంటాయని సమాచారం.

ఏడాదిలో 1400 ఆలయాల నిర్మాణానికి కార్యాచరణ

మంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఏడాది కాలంలో రాష్ట్రంలోని పలు బడుగు, బలహీన వర్గాల ప్రాంతాల్లో సుమారు 1400 దేవాలయాలను నిర్మించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. సచివాలయంలోని నాల్గో బ్లాక్‌లో మంగళవారం మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లోని పలు గ్రామాల్లో ఈ దేవాలయాలను నిర్మించనున్నారు. దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో 1060 దేవాలయాలను నిర్మిస్తుండగా మిగిలిన దేవాలయాలను నిర్మించేందుకు సమరత సేవా ఫౌండేషన్ అనే స్వచ్ఛందసేవా సంస్థ ముందుకు వచ్చిందన్నారు. ఒక్కొక్క దేవాలయం నిర్మాణానికి టిటిడి శ్రీవాణి ట్రస్టు రూ.10లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని, ఇందులో రూ.8లక్షలను దేవాలయాల నిర్మాణానికి, మిగిలిన రూ.2లక్షలను దేవతామూర్తుల విగ్రహాల కొనుగోలుకు వెచ్చించాల్సి ఉంటుందన్నారు. దేవాలయాల నిర్మాణాల్లో కాంట్రాక్టర్ల ప్రమేయం ఉండదని, జిఎస్‌టి కూడా వర్తించదని మంత్రి తెలిపారు. వెంకటేశ్వరస్వామి ఆలయాలకు సంబంధించి టిటిడి ఉచితంగా విగ్రహాన్ని సమకూరుస్తుందని పేర్కొన్నారు. ఆలయాలకు అవసరమైన విగ్రహాలను 25శాతం రాయితీపై టిటిడి సమకూరుస్తుందని చెప్పారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
దుర్గ గుడి ఉద్యోగులకు చార్జిషీట్లు

ఆలయాల్లో పనిచేసే ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. విజయవాడ దుర్గమ్మ ఆలయంలో జరిగిన ఎసిబి తనిఖీల్లో 15మంది ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు గుర్తించారని చెప్పారు. వీరి విషయంలో ఆలయ ఇఓ సమీక్షించి ఆరుగురు ఉద్యోగులు పూర్తిస్థాయి బాధ్యులుగా నిర్ణయించారని వారిపై చార్జిషీట్లను కూడా జారీ చేస్తుందని తెలిపారు.

చట్టాలకు లోబడే వికేంద్రీకరణ : సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

న్యాయప్రక్రియ, రాజ్యాంగ పరమైన చట్టాలకు లోబడి అభివృద్ధి, పాలనా వికేంద్రీకరణను రాష్ట్రంలో అమలు చేస్తామని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారంనాడు తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో శాసన రాజధానికి కట్టుబడి వుందని అన్నారు. ఈ ప్రాంతంలో శాసన రాజధానితోపాటు మరికొన్ని సంస్థలు వస్తాయని, ఈప్రాంత అభివృద్ధికి కట్టుబడి వున్నామని అన్నారు. భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి నష్టంరాకుండా చూస్తామని తెలిపారు. జనవరి 31 తర్వాత సుప్రీం కోర్టు తీర్పు మేరకు వికేంద్రీకరణ బిల్లును మరోసారి పెడతామని అన్నారు. తమపార్టీ నాయకుడు వివేకానందరెడ్డి హత్య కేసు విచారణను మరో చోటికి మారిస్తే తమకు అభ్యంతరం లేదని అన్నారు. వివేకానందరెడ్డి తమ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి స్వయాన చిన్నాన్న అని, ఆయన్ను హత్య చేసిన వారికి శిక్షపడాలని కోరుకుంటున్నామని తెలిపారు. తెలంగాణాలో షర్మిలమ్మ అరెస్టు విషయంలో వ్యక్తిగతంగా బాధ వుందని తెలిపారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తెగా, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెల్లెలుగా ఆమె అంటే అందరికీ గౌరవమేనని అన్నారు. ఆమె అరెస్ట్ తమకు బాధను కల్గించిందని చెప్పారు.

వివేకానందరెడ్డి హత్యకేసు బదిలీపై సిఎం రాజీనామా చేయాలి : చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సొంత బాబాయ్ హత్య కేసు విచారణను పొరుగు రాష్ట్రానికి బదిలీ చేయడంపట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందించాలని తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు. ఈతీర్పుపట్ల ముఖ్యమంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని మంగళవారం ట్విట్టర్‌లో ఆయన పేర్కొన్నారు. ఈ కేసు కడప సిబిఐ కోర్టు నుంచి హైదరాబాద్ సిబిఐ కోర్టుకు బదిలీ చేయడం అంటే ఇక్కడ నిష్పక్షపాతంగా విచారణ జరగదనేది వాస్తవమని తేలిందని అన్నారు.

కుల వివక్షపై ఐక్య పోరాటాలు

కెవిపిఎస్ రాష్ట్ర మహాసభలో సౌహార్ధ సందేశాలు

సౌహార్ధ సందేశం ఇస్తున్న తెలంగాణ కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

రాష్ట్రంలో కుల వివక్ష నిర్మూలనకు ఐక్య పోరాటాలు అవసరమని పలు సంఘాల నాయకులు పేర్కొన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర మహాసభ వేదికలో మంగళవారం సౌహార్ధ సందేశాలు ఇచ్చారు. కెవిపిఎస్ చేసే పోరాటంలో తాము కూడా కలిసి నడుస్తామని తెలిపారు.

ఉద్దేశపూర్వకంగా దాడులు

దళితులపై బిజెపి ఉద్దేశపూర్వకంగా దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతోందని తెలంగాణ కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ పేర్కొన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛను కూడా హరించేలా రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ప్రైవేటీకరణ ద్వారా సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తోందని, ఆ విధానాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

- తెలంగాణ కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్

కెవిపిఎస్ పోరాటాల్లో పాల్గొంటాం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కెవిపిఎస్ చేసే పోరాటాల్లో భాగస్వామ్యమవుతామని ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ దోపిడీలకి వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో రైతు సంఘం అండగా ఉంటుందని తెలిపారు.

- ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి

కుల వివక్ష నిర్మూలన, దేశ రక్షణ కోసం పోరాటం

రాబోయే రోజుల్లో కుల వివక్ష నిర్మూలన, దేశ రక్షణ కోసం పెద్ద ఎత్తున పోరాడాల్సిన అవసరం ఉందని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న అన్నారు. మోడీ నాయకత్వంలో దేశం తిరోగమన దిశలో వెళ్తోందని తెలిపారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు కుట్ర సాగుతోందన్నారు.

- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న

ఐక్య పోరాటాలు

కెవిపిఎస్‌తో కలిసి ఐక్య పోరాటాలు చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు. దేశంలో వ్యవసాయ కార్మికులు, దళితుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడితేనే హక్కులను కాపాడుకోగలమని తెలిపారు.

- వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

పోరాటాలను ఉధృతం చేయాలి

కెవిపిఎస్, సిఐటియు రెండు సంఘాలూ కలిసి పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.గౌస్ దేశాయ్ అన్నారు. వ్యవసాయ కూలీలకు, కార్మికులకు తక్కువ కూలి ఇస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ప్రయివేటీకరణకు, వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు.

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్

విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

మద్యం వల్ల మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఐద్వా కర్నూలు జిల్లా కార్యదర్శి అలివేలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యాన్ని విచ్చలవిడిగా అమ్ముతోందని తెలిపారు. రాయితీలు ఇవ్వాల్సింది బడా పారిశ్రామికవేత్తలకు కాదని, పేద ప్రజలకని తెలిపారు. కెవిపిఎస్ చేసే పోరాటాల్లో భాగస్వామ్యమవుతామన్నారు.

- ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలు

మార్గదర్శిగా 'ఎదురీత'

- పుస్తకావిష్కరణలో బి. తులసీ దాస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాత్రికేయులతో పాటు, అభ్యుదయ భావజాలంగల ప్రతి ఒక్కరికీ సీనియర్ పాత్రికేయులు, ప్రజాశక్తి జర్నలిజం కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఉన్నం. వెంకటేశ్వర్లు (వి.వి) రాసిన ఎదురీత పుస్తకం మార్గదర్శిగా ఉంటుందని ప్రజాశక్తి సంపాదకులు బి. తులసీదాస్ అన్నారు. తాడేపల్లిలోని ప్రజాశక్తి భవన్‌లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఎదురీత పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలుత ప్రజాతంత్ర ఉద్యమంలోనూ, ఆ తరువాత పాత్రికేయ జీవితంలోనూ చోటుచేసుకున్న అనుభవాలను భావి తరాలకు ఉపయోగపడేలా వి.వి అక్షరీకరించారని చెప్పారు. ఆ అనుభవాలను అర్థంచేసుకుని, వాటి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆకాంక్షించారు. పుస్తక రచయిత ఉన్నం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇతరులకు ఉపయోగపడతాయనుకున్న అంశాలనే పుస్తకరూపంలోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజాశక్తి జర్నలిజం కళాశాల ప్రిన్సిపాల్ గడ్డెన్న అధ్యక్షత వహించారు. సిజెఎం వై. అచ్యుతరావు, సర్క్యులేషన్ జిఎం హరికిషోర్ హెచ్‌ఆర్ జిఎం తోడర మల్లు, తదితరులు పాల్గొన్నారు.

దీక్షల్లో కూర్చున్న స్టీల్‌ప్లాంట్ కార్మికులు

దేశ సంపదను ప్రైవేటుకు కట్టబెట్టడం దారుణం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

దేశ సంపదను ప్రైవేటుకు కట్టబెట్టడం దారుణమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 656వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ ఆర్ఎస్ అండ్ ఆర్ఎస్, డిఎన్‌డబ్ల్యు, ఇఎన్ఎండి విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు జె రామకృష్ణ, యు రామస్వామి, కారు రమణ, యు వెంకటేశ్వర్లు, చిత్రాడ సన్యాసిరావు మాట్లాడారు. దీక్షల్లో ఎవి రావు, వి ప్రసాద్, డి శ్రీనివాసరావు, ఎస్ సూరిబాబు, ఎం శంకరరావు, పి నర్సింగరావు, జి మధుసూదన్‌రెడ్డి, పి రాజేశ్వరరావు, పి మహేష్ పాల్గొన్నారు.

దేవాదాయ భూమి ఆక్రమణపై విచారణ

- గోరంట్లలో వివాదం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దేవాలయ భూముల అక్రమ రిజిస్ట్రేషన్‌ను అడ్డుకున్న వారిపై దాడికి యత్నించిన సంఘటన గుంటూరు రూరల్ మండలం గోరంట్ల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. గోరంట్లలోని సీతారాములు దేవస్థానం సర్వే నంబర్ 53/1లో సుమారు రూ.30 కోట్ల విలువ చేసే భూమిని ఎర్రంశెట్టి వేణుగోపాల్, విజయ్, సురేష్ అనే వ్యక్తులు ఆక్రమించారు. అందులో కోట్ల రూపాయల విలువైన సుమారు 800 చదరపు గజాల భూమిని అన్యాక్రాంతం చేశారని నెల్లన్నర క్రితం దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ బి.మహేశ్వరరెడ్డికి ఫిర్యాదులు అందాయి. దేవాదాయశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో అదే గ్రామానికి చెందిన జల్లేపల్లి రామకష్ణ సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ స్పందిస్తూ ఆక్రమణకు గురైన ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ భూమిని కొలతలు వేసి, ఆక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ అధికారులు గోరంట్లకు వచ్చారు. విచారణకు వచ్చిన దేవాదాయశాఖ అధికారులతోపాటు ఫిర్యాదు చేసిన రామకృష్ణ అంతు చూస్తామంటూ ముగ్గురు వ్యక్తులు బెదిరింపులకు దిగడంతో విచారణ అర్థాంతరంగా ఆగిపోయింది. ఈ ఘటనలపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు రామకృష్ణ తెలిపారు.

తల్లీ కొడుకుల ఆత్మహత్య కేసులో కఠిన చర్యలు తీసుకోండి

- డిజిపికి చంద్రబాబు లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో తల్లీకొడుకుల ఆత్మహత్యాయత్నం ఘటనలో తల్లి కామాక్షి మృతిపై సమగ్ర విచారణ చేసి బాధ్యులను తక్షణం అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డికి చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. కోటిపల్లి కామాక్షి, కుమారుడు మురళీకృష్ణ 40 ఏళ్లుగా వుంటున్న రెండు సెంట్ల ఇంటి స్థలాన్ని ఖాళీ చేయించడంతో మనస్థాపంతో విషంతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ కామాక్షి మృతి చెందిందని తెలిపారు. స్థానిక వైసిపి నాయకులు కిలపర్తి వీర్రాజు వీరి ఇంటిపక్కన వున్న 48సెంట్ల భూమిని కబ్జా చేసి లేఅవుట్ వేశాడని, ఈ రెండు సెంట్ల స్థలాన్ని కూడా ఆక్రమించేందుకు తల్లీ కొడుకును వెళ్లగొట్టారని అన్నారు. స్థానిక వైసిపి నాయకులు బాదిరెడ్డి అప్పారావు, యామన దుర్గారావు, బాదిరెడ్డి భీమన్న, కిలపర్తి వీర్రాజు బెదిరింపులకు భయపడే వారు ఆత్మహత్యాయత్నం చేశారని తెలిపారు. బాధిత కుటుంబానికి రూ 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, కామాక్షి ఆత్మహత్యకు కారణమైన దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేఖలో తెలిపారు.

రోడ్ల అభివృద్ధికి కృషి చేయాలి

మంత్రి దాడిశెట్టి రాజా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పాలకమండలి రోడ్ల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి దాడిశెట్టి రాజా పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలోని ఆర్అండ్‌బి బిల్డింగ్స్‌లో ఆంధ్ర ప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నూతన డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ సభ్యులుగా నియమించిన 14 మంది సభ్యుల్లో 13 మంది ప్రమాణ స్వీకారం చేశారు. కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్ శ్రీనివాస రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అన్నమయ్య జిల్లాకు చెందిన అస్రాఫ్, చిత్తూర్ జిల్లా నుంచి డిఆర్ బాల గురునాథ్, అల్లూరి సీతారామ రాజు జిల్లానుండి బత్తుల చిన వెంకట సత్యనారాయణ, కాకినాడ జిల్లానుండి చింతకాయల మాలతి, బాపట్ల నుండి షేక్ అహ్మద్ హుస్సేన్, గుంటూరు నుండి పిల్లి మేరీ, అన్నమయ్య నుండి లింగం గంగాదేవి, గండికోట గుల్జార్ బాషా, కష్ణా నుండి మర్రెడ్డి శిల్ప, కర్నూలు నుండి బి చంద్రశేఖర రెడ్డి, పొట్టిశ్రీరాములు నెల్లూరు నుండి నలగర్ల భారతి, జాజుల లలిత లావణ్య, విశాఖపట్నం నుండి పద్మనాభ అమ్మాజీ, పేలా మాధవిలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దాడిశెట్టి రాజా, ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కనుమూరి సుబ్బరాజు మాట్లాడుతూ సభ్యులంతా రోడ్ల అభివద్ధికి తమవంతు కషి చేయాలని అన్నారు. ఈ దిశగా ప్రతీ డైరెక్టరూ కష్టపడి పనిచేస్తే ఈ ప్రభుత్వంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఇఎన్‌సిలు కె నయీముల్లా, కె వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

ఆరబోతకు అవస్థలు

- తేమ శాతం ని'బంధనాలు'తో తప్పని కష్టాలు
- వారం రోజులు ఆరబెడితేనే కొనుగోలు
- రైతుకు తడిసి మోపెడవుతున్న ఖర్చులు

ధాన్యం ఆరబోస్తున్న కూలీలు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

అప్పులు చేసి ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకోవడానికి అన్నదాతలు నానా తంటాలు పడుతున్నారు. ప్రభుత్వం విధించిన పలు నిబంధనలతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలంటే అనేక అవస్థలు పడాల్సి వస్తోంది. ముఖ్యంగా తేమ శాతం నిబంధన ధాన్యం వెంటనే అమ్ముకోవడానికి అడ్డంకిగా మారింది. నూర్పిడి అయిన ధాన్యాన్ని అమ్ముకోవాలంటే వారం రోజులపాటు పూర్తిగా ఆరబెడితేనే ఆర్‌బికెల్లో కొనుగోలు చేస్తున్నారు. దీంతో, ఆరబెట్టేందుకు అదనపు ఖర్చవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో 3.37 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. సుమారు 5.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే 1.65 లక్షల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి. దాదాపు రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. దీనిలో ఇప్పటి వరకు 43,967 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే అధికారులు కొనుగోలు చేశారు. తేమ కారణంగా మిగిలిన ధాన్యం ఇంకా రైతుల వద్దే ఉంది. దీంతో. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టే పనిలో పడ్డారు.

అదనపు ఖర్చులు

ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా పలు నిబంధనల వల్ల రైతులకు అదనపు ఖర్చులు తప్పడం లేదు. వాతావరణ అనుకూల పరిస్థితుల్లో ఎక్కువమంది రైతులు యంత్రాల ద్వారా వరి కోతలను పూర్తి చేస్తున్నారు. ఈ ధాన్యంలో 17 శాతం మించి తేమ ఉంటోందంటూ అధికారులు కొనుగోలు చేయట్లేదు. దీంతో, పంట కోసినప్పటి నుంచి దాదాపు వారం రోజులు ఆరబెట్టాల్సి వస్తోంది.

ఒక ఎకరా ధాన్యం ఆరబోతకు రోజుకు పది టార్పాలిన్లు అవసరం అవుతున్నాయి. ఒక్కో టార్పాలిన్‌కు రోజుకు రూ.15 అద్దె చెల్లించాలి. ఇలా వారం రోజులకు రూ.1,050, అరబోతకు కూలి ఖర్చులతో కలుపుకొని ఎకరాకు రూ.6,650 నుంచి రూ.8,050 అవుతోందని రైతులు చెబుతున్నారు. ధాన్యంలో వ్యర్థాలను తొలగించే బాధ్యత కూడా రైతులదే. ఇలా అదనపు ఖర్చులు భరించలేని కొందరు తప్పనిసరి పరిస్థితుల్లో దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు.

ఐదు రోజులుగా ఆరబెడుతున్నాను

నేను మూడున్నర ఎకరాలు కౌలుకు తీసుకొని వరి సాగు చేశాను. అప్పు చేసి పెట్టుబడి పెట్టాను. అల్పపీడనంతో వరి కోత యంత్రం ద్వారా పూర్తి చేశాను. తేమ శాతం ఎక్కువ ఉందంటూ అధికారులు చెప్పడంతో ఐదు రోజులుగా ధాన్యాన్ని ఆరబెడుతున్నాను. మరో రెండు రోజులు ఆరబెడితేనేగానీ ధాన్యం కొనలేమని చెబుతున్నారు రోజుకు కూలి ఖర్చులు, టార్పాలిన్ల అద్దె, ఇతర ఖర్చులు కలిసి రూ.1,150 వరకూ ఖర్చు అవుతోంది.

- వాసంశెట్టి కోటేశ్వరరావు, కౌలు రైతు, చంద్రంపాలెం, సామర్లకోట మండలం

నిబంధనలు సడలించాలి

ఆరు ఎకరాల్లో వరి సాగు చేశాను. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో యంత్రాల ద్వారా కోతలు పూర్తి చేశాను. తేమ శాతం నిబంధనతో వారం రోజులుగా ధాన్యాన్ని జాతీయ రహదారిపై ఆరబెడుతున్నాను. టార్పాలిన్లకు, కూలి, ఇతర ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. ప్రభుత్వం నిబంధనలు సడలించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

- అత్తిలి సూర్యనారాయణమూర్తి, రైతు, సర్పవరం, కాకినాడ రూరల్

రిటైల్ డిజిటల్ రూపీ వచ్చేస్తోంది..

రేపటి నుంచి పైలట్ ప్రాజెక్టు ప్రారంభం

ముంబయి : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గురువారం నుంచి రిటైల్ డిజిటల్ రూపీ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించనుంది. తొలుత ఎంపిక చేసిన ముంబయి, న్యూఢిల్లీ, బెంగళూరు, భువనేశ్వర్ నగరాల్లో ఇ-రూపాయిని అందుబాటులో ఉంచుతున్నట్లు ఆర్‌బిఐ పేర్కొంది. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సిబిడిసి)గా వ్యవహరించే ఈ డిజిటల్ రూపాయి పైలట్ ప్రాజెక్ట్‌లో ఆ కరెన్సీ సృష్టి, పంపిణీ, రిటైల్ వినియోగం మొత్తం ప్రక్రియను నిశితంగా పరిశీలించనున్నట్లు ఆర్‌బిఐ తెలిపింది. అనంతరం రిటైల్ డిజిటల్ రూపాయిలో చేయాల్సిన మార్పులపై దృష్టి సారించనుంది. ఆ తర్వాత అహ్మదాబాద్, గ్యాంగ్‌టక్, గౌహతి, హైదరాబాద్, ఇండోర్, కొచ్చి, లక్నో, పట్నా, సిమ్లాలకు విస్తరించనున్నట్లు ఆర్‌బిఐ వెల్లడించింది. పైలట్ ప్రాజెక్ట్ కోసం 8 బ్యాంకులను ఆర్‌బిఐ ఎంపిక చేసింది. తొలి దశ దేశవ్యాప్తంగా నాలుగు నగరాల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంక్, ఎస్ బ్యాంక్, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకులు ఈ సేవలను అందించనున్నాయి. ఆ తర్వాత బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్‌తో సహా మరో నాలుగు బ్యాంకులు ఈ పైలట్ ప్రాజెక్టులో చేరనున్నాయి. పైలట్ ప్రాజెక్ట్‌లో ఎంపిక చేసిన ప్రదేశాలలో వినియోగదారులు, వ్యాపారుల మధ్య బృందాన్ని ఏర్పాటు చేస్తారు. ఇ-రూపాయి బ్యాంకుల ద్వారా పంపిణీ చేస్తారు. వినియోగదారులు దీన్ని మొబైల్ ఫోన్లలోని డిజిటల్ వాలెట్లలో ఉంచుకోవచ్చు. ఈ డిజిటల్ వాలెట్ల ద్వారా వ్యక్తి నుంచి వ్యక్తికి లేదా వ్యక్తి నుంచి వ్యాపారికి లావాదేవీలు జరుగుతాయి. . ఇ-రూపాయి విలువ ప్రస్తుతం ఉన్న కరెన్సీకి సమానంగానే ఉంటుంది. దీన్ని తొలుత నవంబర్ 1 నుంచి ఎంపిక చేసిన టోకు అవసరాలకు వినియోగించేలా పైలట్ ప్రాజెక్టును చేపట్టారు.

ఎఐలో విస్తారా విలీనం

న్యూఢిల్లీ : టాటా సన్స్ కంపెనీకి చెందిన ఎయిరిండియా (ఎఐ)లో సింగపూర్ విమాన కంపెనీ విస్తారా విలీనం కానుంది. విస్తారాను ఎఐలో కలిపేందుకు టాటా సన్స్, సింగపూర్ ఎయిర్ లైన్స్ మధ్య మంగళవారం ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా ఎఐలో సింగపూర్ ఎయిర్‌లైన్స్ 250 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. దీంతో ఎఐలో సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కు 25.1 శాతం వాటా దక్కనుంది. ఈ విలీనం ప్రక్రియను 2024 మార్చి కల్లా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

కార్మికోద్యమానికి నండూరి జీవితం అంకితం

- వర్థంతి కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

కార్మికోద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తిత్వం నండూరి ప్రసాదరావు సొంతమని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు కొనియాడారు. విశాఖ జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో నండూరి ప్రసాదరావు వర్థంతిని మంగళవారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ.. ఉన్నత విద్యను అభ్యసించి, అనేక అవకాశాలు వదులుకున్న త్యాగశీలి నండూరి ప్రసాదరావు అని తెలిపారు. యువతను చైతన్యపరిచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేవారన్నారు. సిపిఎం పూర్తికాలం కార్యకర్తగా చేరి ప్రజా పోరాటాల్లో భాగమయ్యారని తెలిపారు. రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైనప్పటికీ నిరాడంబర జీవితాన్ని గడిపిన ఆదర్శనీయుడన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కీలకమైన పోరాటాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని కొనియాడారు. ఆ మహనీయుని ఆదర్శాలను కొనసాగించడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అన్నారు. సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, విశాఖ జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్, నాయకులు డాక్టర్ బి.గంగారావు, పి.మణి, పి.వెంకటరెడ్డి, ఎం.సుబ్బారావు, ఆశావర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, మేరీ పాల్గొన్నారు.

నండూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నర్సింగరావు, తదితరులు

ఎప్పుడైనా ఎన్నికలు రావచ్చు

- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి - పలాస (శ్రీకాకుళం)

రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో మంత్రి నూతన క్యాంపు కార్యాలయం (ప్రగతి భవన్)ను ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో ఉన్నామని, ప్రతి కార్యకర్తా సంసిద్ధంగా ఉండాలని అన్నారు. సిఎం జగన్‌ను శాశ్వత ముఖ్యమంత్రిగా చూసేందుకు కార్యకర్తలంతా కష్టపడి పనిచేయాలని కోరారు. ప్రతిపక్షాలతోపాటు కొన్ని పత్రికలు పనిగట్టుకొని తనపై దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలకు తానేంటో తెలుసని, పిచ్చి రాతలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని, సముద్ర తీరంలో పుట్టిన తనకు కెరటాలే ఆదర్శమన్నారు. ప్రజల తోడు, అండ, ప్రేమ ఉన్నంత వరకు తన వెంట్రుక కూడా పీకలేరని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగన్ ముఖ్యమంత్రి కాకపోతే తాను ఎమ్మెల్యేగా గెలిచినా అసెంబ్లీలో అడుగు పెట్టనన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు

సుమారు రూ.50.00 లక్షల విలువ గల 1 పనికి పల్నాడు జిల్లాలో రహదారి అభివృద్ధి పరచుటకు నిట్ నెం.ఎస్ఇ/(ఆర్అండ్‌బి)/జిఎన్‌టి/2022-23, తేది: 23.11.2022 ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.tender.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 08.12.2022, సా.3.30గం.ల వరకు. ఫోన్ : 0863-2234326.

సం/- పర్యవేక్షక ఇంజనీరు,
(ర.భ)వలయము, గుంటూరు.

DIPRNo:6893/CL/ADVT/1/1/2021-22

అలీ కుమార్తె వివాహ రిసెప్షన్‌కు సిఎం హాజరు



అలీ కుమార్తె వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న సిఎం జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు, సినీ నటుడు అలీ కుమార్తె వివాహ రిసెప్షన్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్ మంగళవారం జరిగిన ఈ వేడుకలో ముఖ్యమంత్రి హాజరై నూతన వధూవరులు మహ్మమద్ ఫాతిమా రమేజున్, షేక్ షహయాజ్‌లను ఆశీర్వదించారు. వారికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. సిఎం వెంట వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ, శాసన మండలి ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్, జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, జిల్లా ఉన్నతాధికారులు ఉన్నారు.

వికేంద్రీకరణకు తొలగిన అడ్డంకి

- శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా ప్రభుత్వం తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయానికి సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో అడ్డంకులు తొలగిపోయాయని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శ్రీకాకుళంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించి మూడు రాజధానులకు మద్దతు పలకాలని కోరారు. చట్టాలు చేసే శాసన వ్యవస్థను శాసించాలని చూడడం న్యాయవ్యవస్థకు సరికాదనే న్యాయ నిపుణుల అభిప్రాయాలను సుప్రీంకోర్టు గుర్తు చేయడం శుభ పరిణామమన్నారు. చట్టాలు చేసే శాసన వ్యవస్థ చర్యలను తప్పు పట్టడం విషయంలో హైకోర్టు అతిగా జోక్యం చేసుకుందన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలు న్యాయవ్యవస్థపై అచంచలమైన విశ్వాసాన్ని కలిగించిందని చెప్పారు. ఆరు నెలల్లో అమరావతి రాజధానిని నిర్మించాల్సిందేనని హైకోర్టు ఇచ్చిన తీర్పు సరికాదని సుప్రీంకోర్టు పేర్కొనడం రాష్ట్ర ప్రజల విజయంగా అభివర్ణించారు. ఆరు నెలల్లో ఇల్లు నిర్మించకోవడమే సాధ్యం కాదన్నారు. రాజధాని, అభివృద్ధి వంటి అంశాలను నిర్ణయించే అధికారం చట్టసభలకు ఉంటాయని తెలపారు. వికేంద్రీకరణపై టిడిపి, జనసేన తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు పరిధి దాటి వ్యవహరించడం వల్లే సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. కార్యనిర్వాహక రాజధానిని విశాఖలో, కర్నూలులో న్యాయ రాజధాని, అమరావతిలో శాసన రాజధానిని ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకొస్తాం : వలీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకొస్తామని రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ అన్నారు. మంగళవారం నూతనంగా నియామకం అయిన ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యాన నేతలంతా ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి ముకుల్ వాస్నిక్‌లతో పాటు ఇతర నేతలను కలిశారు. అనంతరం మస్తాన్‌వలీ మీడియాతో మాట్లాడుతూ ఏపికి ఇచ్చిన విభజన హామీలు అమలు పరిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపికి ప్రత్యేక హోదా ఇస్తామని అన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ అంటున్న జగన్ ప్రభుత్వం, రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. వివేకానంద రెడ్డి హత్య కేసును ఏపి నుంచి తెలంగాణకి తరలిపోవడంపై సిఎం జగన్ సమాధానం చెప్పాలన్నారు.

వైద్యులు, ఆసుపత్రులపై దాడుల నిరోధానికి చర్యలు

ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైద్యులు, ఆసుపత్రులపై తరచుగా జరుగుతున్న దాడులు నిరోధానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దీనికోసం వైద్యరక్షణ చట్టంలో సవరణలు చేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విజయవాడ ఏలూరు రోడ్డులోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నూతనంగా రాష్ట్రంలో ఆసుపత్రులు పెట్టేందుకు ముందుకు వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు మంజూరు చేయాలన్నారు. కోవిడ్ సమయంలో విధులు నిర్వహిస్తూ మరణించిన ప్రైవేటు వైద్యులకు నష్టపరిహారం అందలేదని ప్రభుత్వం చొరవచూపి ఆయా కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి డాక్టర్ రవికృష్ణ విజ్ఞప్తి చేశారు. ఆస్పత్రుల్లో రోగులు మరణించినప్పుడు సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ముగ్గురు వైద్య నిపుణులు కమిటీ ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని నిర్ధారించిన తర్వాతనే కేసులు నమోదు చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ అనుమతులు 50 పడకల ఆసుపత్రులకు మాత్రమే ఇస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించేందుకు 20 పడకల వసతి ఉండి, ఒకటి లేదా రెండు స్పెషాలిటీలు ఉన్న ఆసుపత్రులను కూడా పరిగణలోకి తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా జాతీయస్థాయిలో వైద్యులకు పురస్కారాలు అందించిన విధంగానే రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటురంగంలో ఉన్నత సేవలు అందించిన వైద్యులకు రాష్ట్ర స్థాయి పురస్కారాలు ప్రవేశపెట్టాలని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఐఎంఎ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ సి.శ్రీనివాసరాజు, ఐఎంఎ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణి భూషణ్, ఫైనాన్షియల్ సెక్రటరీ డాక్టర్ ఎం. రవీంద్రనాథ్ ఐఎంఎ నగర అధ్యక్షులు డాక్టర్ ఎంఎ రెహమాన్ పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణంపై చర్చకు సిద్ధం

- రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి-విజయనగరం

జగనన్న ఇళ్ల నిర్మాణంపై పవన్‌కల్యాణ్ ఎక్కడ చర్చకు వచ్చినా సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర గృహనిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ అన్నారు. జగనన్న కాలనీల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాల ప్రగతిని చూసిన తరువాతే, ప్రతిపక్ష నేతలు మాట్లాడాలని మంత్రి సూచించారు. విజయనగరంలోని గుంకలాం వద్ద గల జగనన్న కాలనీని మంత్రి జోగి రమేష్ మంగళవారం పరిశీలించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంకలాంలో సుమారు 10,600 మందికి ఇళ్లు మంజూరు చేయగా, ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. కొద్ది రోజుల క్రితం ఈ లేఅవుట్‌ను చూసేందుకు వచ్చిన జనసేన నేత పవన్ కల్యాణ్‌కు జరుగుతున్న ప్రగతి కనిపించలేదా? అని ప్రశ్నించారు. ఒక్క లబ్ధిదారుడైనా పవన్‌ను కలిసి తమ ఇబ్బందులు ఏమైనా చెప్పారా? అని నిలదీశారు. లేఅవుట్‌లో జరుగుతున్న ప్రగతిని పరిశీలించకుండా చౌకబారు విమర్శలకు దిగారని ధ్వజమెత్తారు. ప్రతిపక్షాలు ఈర్ష్య పడే రీతిలో జగనన్న కాలనీల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి తెలిపారు. పర్యటనలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీలు డాక్టర్ పి.రమేష్ బాబు, ఇందుకూరి రఘురాజు, జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి వ్యవసాయ సాంకేతికతలపై సదస్సు

- వ్యవసాయ వర్సిటీ విసి విష్ణువర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నూతన వ్యవసాయ సాంకేతికతలపై సదస్సు, ప్రదర్శన డిసెంబరు 3 నుంచి 5 వరకు గుంటూరు జిల్లా లాంలోని వ్యవసాయపరిశోధన స్థానంలో జరుగుతుందని ఎన్‌జి రంగా వ్యవసాయ వర్సిటీ ఉప కులపతి ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. వ్యవసాయ పశువైద్య విశ్వవిద్యాలయం, ఉద్యాన విశ్వవిద్యాలయం భాగస్వామ్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. 33 పరిశోధన స్థానాలు, 13 కృషి విజ్ఞాన కేంద్రాలు, 13 ఏరువాక కేంద్రాలు, 150 ప్రైవేటు సంస్థల సంస్థల భాగస్వామ్యంతో విత్తనాలు, ఎరువులు, కలుపు మందులు, తెగుళ్ల మందులు, పురుగు మందులు, యంత్రాలు, పరికరాలు, పనిముట్లను ప్రదర్శించనున్నారని తెలిపారు.

వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రదర్శనను ప్రారంభిస్తారన్నారు. రోజూ 15 వేల మంది విద్యార్థులు, రైతులు, రైతు మహిళలు, వ్యవసాయంలోని భాగస్వామ్య కంపెనీల వారు పాల్గొంటారని తెలిపారు.

హింసపై సత్వర చర్యలు

మహిళా కమిషన్‌కు ఐద్వా లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహిళలు, చిన్నారులపై జరుగుతున్న హింస, దాడులు, అత్యాచారాలకు వ్యతిరేకంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఐద్వా కోరింది. ఈ మేరకు మహిళా కమిషన్‌కు ఐద్వా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రభావతి, రమాదేవి మంగళవారం లేఖ రాశారు. కుటుంబ హింసకు సంబంధించి కేసు ఐపిసి 498ఏను నీరు గార్చారని తెలిపారు. రెండు నెలల్లో పరిష్కారం కావాల్సిన కేసులు కూడా సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయని, సిబ్బంది కొరతతో మహిళలకు న్యాయం జరగడం లేదని వివరించారు.

గృహ హింస నిరోధక కేంద్రంలో ఐదుగురు, సఖి కేంద్రంలో 19 మంది ఉండాల్సి ఉండగా ఎక్కువ చోట్ల ముగ్గురు, నలుగురు సిబ్బంది ఉన్నారని, దీంతో కేంద్రాలు కునారిల్లుతున్నాయని తెలిపారు. ఉన్నవారికీ సక్రమంగా జీతాలు అందడం లేదని పేర్కొన్నారు. ఫోక్సో కేసుల్లో ప్రత్యేక కోర్టులు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రెండు సంవత్సరాల క్రితం ప్రకటించారని, ఇంతవరకు ఒక్క జిల్లాలోనూ ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయలేదని తెలిపారు. రాష్ట్రంలోనూ ఇటీవల పసిపిల్లల మీద అత్యాచారాలు, లైంగిక వేధింపులు పెరిగాయని పేర్కొన్నారు. హాస్టళ్లలో, ఆశ్రమ పాఠశాలల్లో ఈ తరహా ఘటనలు ఎక్కువగా ఉన్నాయని, విచారణ జరిగేలోపు నిందితులు బెయిల్‌పై విడుదల అవుతున్నారని పేర్కొన్నారు. అనంతరం బాధితులపై ఒత్తిడి చేస్తున్నారని, సామాజికంగానూ అవమానం ఎదుర్కోవాల్సి వస్తోందని ప్రకటించారు.

విశాఖపట్నం చినముషిరివాడలో అత్యాచారానికి గురైన పాపకు ఇంతవరకు నష్టపరిహారం అందలేదని తెలిపారు. రాష్ట్రంలో వివరాలు సులభంగా సేకరించగల మహిళా కమిషన్ మహిళలకు, పిల్లలకు రక్షణ కల్పించేలా ప్రత్యేక కోర్టుల ఏర్పాటుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. నవంబరు 25 నుండి డిసెంబర్ 10 వరకూ ఐక్యరాజ్యసమితి ప్రకటించిన హింసా వ్యతిరేక చర్యల్లో భాగంగా మహిళలు, పిల్లలపై దాడులకు వ్యతిరేకంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఐద్వా కోరింది.

ట్విట్టర్‌కు ఆపిల్ ప్రకటనలు నిలిపివేత

శాన్‌ఫ్రాన్సిస్కో : టెస్లా అధినేత ఎలన్ మస్క్ ట్విట్టర్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత అందులో జరుగుతున్న అనుహ్య పరిణామాలను చూసి ఆపిల్ తన ప్రకటనలను నిలిపివేసినట్లు తెలుస్తోంది. ట్విట్టర్‌కు ఆపిల్ ప్రకటనలు నిలిపివేసిన విషయాన్ని మస్క్ నిర్ధారిస్తూ ట్వీట్ కూడా చేశారు. అదే విధంగా ఆపిల్ తన యాప్ స్టోర్ నుంచి ట్విటర్‌ను తొలగిస్తామని కూడా బెదిరిస్తోందని పేర్కొన్నారు. ఈ దాడి తన టెస్లాపై కూడా కొనసాగుతుందా అని మస్క్ ప్రశ్నిస్తూ మరో ట్వీట్ చేశారు. ట్విటర్‌కు ప్రకటనల ద్వారా వస్తున్న ఆదాయంలో ఆపిల్‌దే అధిక భాగం కావడం విశేషం. ప్రతీ ఏడాది దాదాపు 100 మిలియన్ డాలర్ల (రూ.817 కోట్లు) పైనే ఖర్చు చేస్తోందని సమాచారం.

కొరిజెండమ్

ఇందుమూలంగా జారీ చేయబడినకొరిజెండమ్ ఏమనగా, ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా **22.11.2022** తేదీన "ప్రజాశక్తి - విజయవాడ కవర్స్ కృష్ణ" -(తెలుగు ఎడిషన్) లో లోన్ ఖాతా సంఖ్య(ల)కు **HHLVJW00230564** మరియు **HHLVJW00230643** కు వ్యతిరేకంగా ప్రచురించబడిన నోటీసు ఈ క్రింది విధంగా ఉంది:

పారా నెం. స్వాధీనం నోటీసులో 1:

దయచేసి రెండు అకౌంట్‌లలో డిమాండ్ నోటీసు తేదీ **20.06.2019** మరియు బకాయి మొత్తం తర్వాత పేర్కొన్న తేదీని **19.06.2019** గా చదవండి.

పైన పేర్కొన్న ప్రచురణలోని మిగిలిన విషయాలు అలాగే ఉంటాయి.

22.11.2022 తేదీన "ప్రజాశక్తి - విజయవాడ కవర్స్ కృష్ణ"-(తెలుగు ఎడిషన్)లో ప్రచురించబడిన ప్రచురణలో భాగంగా మరియు పార్శిల్‌గా ఈ కొరిజెండమ్‌ను దయచేసి చదవవచ్చు.

అధికృత అధికారి
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CENTRAL INSTITUTE OF PETROCHEMICALS ENGINEERING & TECHNOLOGY (CIPET)
केंद्रीय पेट्रोरसायन अभियांत्रिकी एवं प्रौद्योगिकी संस्थान (सिपेट)
CENTRE FOR SKILLING AND TECHNICAL SUPPORT (CSTS)
Department of Chemicals & Petrochemicals
Ministry of Chemicals & Fertilizers, Govt. of India
Survey No.: 377, Surampalli Village, Gannavaram Mandal,
Vijayawada Krishna Dist. - 521 212
E- Mail: vijayawada@cipet.gov.in website: www.cipet.gov.in

Advt. No.: CIPET/CSTS/VJA/STU.UNI/2022-23/02

E-TENDER NOTICE

Central Institute of Petrochemicals Engineering and Technology (CIPET), Centre for Skilling and Technical Support (CSTS), Vijayawada, a premier National institute invites expression of interest through e-Tender **UNDER SINGLE STAGE TWO BIDSYSTEM IN E -TENDER PORTAL (www.tenderwizard.com/CIPET)** from Reputed Suppliers/ Firms having valid Firm registration, PAN, IT Return & GST Registration Certificate for Supply of Stitched uniforms to the students on rate contract basis for a year.

Bidders are requested to visit the website **www.tenderwizard.com/CIPET** or **www.cipet.gov.in** and submit their respective bids in e-tender. The last date for online submission of the bid is 14.12.2022, 05:00 P.M.

Any corrigendum/addendum shall be displayed only in the website of CIPET. All the bidders are informed to regularly visit the website for any updations.

For further clarifications, please contact 9000422500.

Joint Director & Head reserves the absolute right to accept/reject any of the tenders in part or full at any stage of the tender process without assigning any reasons thereof.

Sd/- Joint Director & Head

బహిరంగ ప్రకటన

ICICI Home Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్) ముంబయి 400051

కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరీ కుర్లా రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబయి 400059
బ్రాంచ్ ఆఫీస్: సుప్రియ టవర్స్, 1వ ఫ్లోర్, డోర్ నెం.5-37-155, 4/15, బ్రాడీపేట, గుంటూరు ఆంధ్రప్రదేశ్ 522002
బ్రాంచ్ ఆఫీస్: 2వ ఫ్లోర్, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మహాత్మాగాంధీ రోడ్, చంద్రమౌళిపురం, విజయవాడ 520010

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత/లు ఐసిఐసిఐ హెూం ఫైనాన్స్ నుండి పొందిన రుణసౌకర్యానికి సంబంధించిన అసలు, వడ్డీ మొత్తాలను సకాలంలో చెల్లించటంలో విఫలమైనందున వారి రుణఖాతాలు నిరర్థక ఆస్తులు(ఎన్‌పిఎ)గా వర్గీకరింపబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) నిబంధనల మేరకు వారికి చివరిగా తెలిసిన చిరునామాకు డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. అయితే అది వారికి అందకుండా తిరిగి రావటంతో ఆ సమాచారాన్ని ఈ బహిరంగ ప్రకటన రూపంలో జారీ చేయటమైనది.

క్ర. సం	రుణగ్రహీత/సహరుణగ్రహీత/హామీదారు/ (రుణఖాతా నెం)/చిరునామా	తనఖా/చర్య తీసుకోబడే ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు పంపిన తేదీ/ నోటీసుతేదీ నాటికి బకాయి మొత్తము	ఎన్‌పిఎ తేదీ
1.	అంకం రామచంద్రరావు (రుణగ్రహీత), డోర్ నెం.20-28-27, చినరావూరు, స్టేషన్ రోడ్ ఎదురుగా, గుంటూరు జిల్లా 522201 LHGTR00001465100 .	ఆంధ్రప్రదేశ్ తెనాలి ఆర్ ఎస్ నెం.696, టిఎస్ నెం.503, చినరావూరు, 522301, లైబ్రరీ రీడింగ్ రూమ్ ఎదురుగా ఈస్ట్ వెంకయ్య వీధి, కంచర్ల వీధి. హద్దులు: ఉత్తరం. మున్సిపల్ బజార్, దక్షిణం, గాలి బజార్, తూర్పు. మున్సిపల్ బజార్, పశ్చిమం. కె వసంతరావుకు చెందిన ఆస్థి.	10-11-2022 Rs. 50,27,547/-	08/11/ 2022
2.	తూములూరి నరసింహారావు, (రుణగ్రహీత), 4/65, మెయిన్‌రోడ్, భీమవరం, కృష్ణా జిల్లా 521178. LHVJW00001415509.	డోర్ నెం.4-97, ఆర్ఎస్ నెం.151/ఎ2, గాంధీబమ్మ సెంటర్ భీమవరం, జగ్గయ్యపేట కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ& 521175, హద్దులు: ఉత్తరం. పి భాస్కరరావుకు చెందిన ఆస్థి 55 అడుగులు, దక్షిణం. షేక్ మౌలాలీకి చెందిన ఆస్థి, తూర్పు.పి భాస్కరరావుకు చెందిన ఆస్థి 32 అడుగులు, పశ్చిమం. బజారు 34 అడుగులు.	10-11-2022 Rs. 30,42,739/-	08/11/ 2022
3.	పార్థసారథి వంకదారు (రుణగ్రహీత), 31-10-20, ప్లాట్ నెం.203, విశ్వనాథ సత్యనారాయణ వీధి, ఎస్ఆర్ఆర్ సివిఆర్ కాలేజ్ వద్ద, విజయవాడ 520004, LHVJW00001368879.	అసెస్మెంట్ నెం. 19342, ఎన్‌టిఎస్ఎన్ఓ 130, రెవిన్యూ వార్డు 9, కొత్తవార్డు 19, మున్సిపల్ ఏరియా, విజయవాడ 520007, హద్దులు: ఉత్తరం. రైవస్ కాలువ, దక్షిణం. ఏలూరురోడ్, తూర్పు. కె వీరయ్యకు చెందిన ఆస్థి, పశ్చిమం. వి గాంధీకి చెందిన ఆస్థి.	10-11-2022 Rs. 6,14,843/-	03/11/ 2022
4.	పార్థసారథి వంకదారు (రుణగ్రహీత), వి మంజుశ్రీ (సహరుణగ్రహీత), భాస్కర్ వంకదారు (సహరుణగ్రహీత), పవన్‌కుమార్ (సహరుణగ్రహీత), 31-10-20, ప్లాట్ నెం.203, విశ్వనాథ సత్యనారాయణ వీధి, ఎస్ఆర్ఆర్ సివిఆర్ కాలేజ్ వద్ద, విజయవాడ 520004. NHVJW00001262257.	డోర్ నెం.20-1-13, అసెస్మెంట్ నెం.19342, రెవిన్యూ వార్డ్ నెం.9, కొత్త వార్డు నెం.19, 237 మున్సిపల్ వార్డు నెం.20 43 బస్‌స్టాండ్ వద్ద, విజయవాడ 520007, హద్దులు: ఉత్తరం. రైవస్ కాలువ, దక్షిణం. ఏలూరు రోడ్, తూర్పు. కె వీరయ్యకు చెందిన ఆస్థి, పశ్చిమం. వి గాంధీకి చెందిన ఆస్థి.	10-11-2022 Rs. 30,94,218/-	03/11/ 2022
5.	పార్థసారథి వంకదారు (రుణగ్రహీత), వి మంజుశ్రీ (సహరుణగ్రహీత), భాస్కర్ వంకదారు (సహరుణగ్రహీత), పవన్‌కుమార్ (సహరుణగ్రహీత), 31-10-20, ప్లాట్ నెం.203, విశ్వనాథ సత్యనారాయణ వీధి, ఎస్ఆర్ఆర్ సివిఆర్ కాలేజ్ వద్ద, విజయవాడ 520004. NHVJW00001262258.	అసెస్మెంట్ నెం.19342, బ్లాక్ నెంన.4, ఎన్‌టిఎస్ నెం.130, రెవిన్యూ వార్డ్ నెం.9, కొత్త వార్డు నెం.19, 237 మున్సిపల్ బస్‌స్టాండ్ , ఏలూరు రోడ్ విజయవాడ 520007, హద్దులు: ఉత్తరం. వి గాంధీకి చెందిన ఆస్థి, రైవస్ కాలువ, దక్షిణం. ఏలూరు రోడ్, తూర్పు. కె వీరయ్యకు చెందిన ఆస్థి, పశ్చిమం. ఏలూరు రోడ్.	10-11-2022 Rs. 18,02,122/-	03/11/ 2022

నోటీసును ప్రత్యామ్నాయ మార్గంలో అందించేందుకు చర్యలు తీసుకోబడుతున్నాయి. పైన పేర్కొనబడిన చట్ట నిబంధనల మేరకు ఈ నోటీసు ప్రచురితమైన 60 రోజుల్లోగా బకాయి సొమ్మును చెల్లించవలసిందిగా పైన పేర్కొనబడిన రుణగ్రహీత/లు, మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే చోట) సూచించబడుతున్నారు. లేనియెడల పై చట్ట నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియచేయటమైనది.

తేదీ: నవంబర్ 30, 2022
స్థలం: తెనాలి, జగ్గయ్యపేట, విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హెూం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

సంపాదకీయం

'ఉపాధి' ఉసురు తీస్తారా?

కార్పొరేట్లకు రాయితీల వర్షం కురిపిస్తున్న కేంద్ర ప్రభుత్వం పేదలకు ప్రయోజనకారిగా ఉన్న ఉపాధి హామీ చట్టం ఉసురు తీసేందుకు ప్రయత్నించడం ఆందోళనకరం. నరేంద్ర మోడీ గద్దెనెక్కినప్పటి నుండి 'ఉపాధి' పట్ల చిన్నచూపు చూస్తున్నారు. వామపక్షాలు అప్పటి కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వంపై ఒత్తిడి చేసి తీసుకొచ్చిందే మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం. వ్యవసాయ కార్మికులు, పేద రైతులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ చట్టం రూపుదిద్దుకుంది. కనీసం వంద రోజులైనా పని కల్పించాలని, కోరుకున్న వారందరికీ పని ఇవ్వాలనేది ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ఈ చట్టం కాంగ్రెస్ వైఫల్యాలకు సజీవ స్మారక చిహ్నమని, చాలా ఏళ్లు అధికారంలో ఉన్న తర్వాత పేదవాడికి కొన్ని రోజులు గుంతలు తవ్వే పని అప్పగించడమే వారు చేయగలిగిందంటూ 2015 లోనే ప్రధాని నరేంద్రమోడీ ఎద్దేవా చేశారు. నాటి నుంచి ఈ చట్టానికి తూట్లు పొడిచేందుకు కాషాయ సర్కారు చేయని ప్రయత్నం లేదు. అందులో భాగమే తాజాగా గ్రామీణాభివృద్ధి శాఖ మాజీ కార్యదర్శి అమర్‌జిత్ సిన్హా నేతృత్వంలోని కమిటీ నియామకం. ఈ చట్టంలో తీసుకురావాల్సిన మార్పులు, కేటాయించే పనులు, వాటిలో తీసుకురావాల్సిన మార్పులు, ఖర్చులు, రాష్ట్రాల మధ్య తేడాలు లాంటి అంశాలను పరిశీలిస్తారని సర్కారు చెబుతోంది. కానీ, అసలు లక్ష్యాలు వేరుగా ఉన్నాయని పరిశీలకుల భావన.

తొలుత దేశవ్యాప్తంగా వంద జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయగా, 2008-2009 నుంచి దేశమంతటికీ విస్తరించారు. నాటి నుంచి 2014 వరకూ గ్రామీణ ప్రాంత కుటుంబాల్లో 30 శాతం మందికి ఉపాధి లభించగా, మోడీ సర్కారు వచ్చిన తరువాత 2014 నుంచి 20 వరకూ చూస్తే 26 శాతం మందికే ఉపాధి కల్పించింది. ఉపాధి హామీ పనుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 18 శాతం మంది తిరస్కరణకు గురవుతున్నారని అధికారిక గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకూ తొలి అర్ధ సంవత్సరంలోనే కోటిన్నర మందికి ఉపాధిని కేంద్రం తిరస్కరించింది. దరఖాస్తు చేసుకున్న అందరికీ ఉపాధి కల్పించాలన్న చట్టం లక్ష్యానికి కేంద్రం మంగళం పాడింది. మరోవైపు ఏదో ఒక కొర్రీ పెడుతూ పథకం నిధుల చెల్లింపులో జాప్యం చేస్తూ ఉండటం షరామామూలుగా మారింది. ఉపాధి హామీ చట్టం ప్రకారం కార్మికుల మస్తరు రోల్స్‌లో నమోదు చేసిన 15 రోజుల్లో వేతనం చెల్లించాల్సి ఉంది. ఈ 'ఉపాధి' పీక నులమాలని చూస్తున్న కేంద్రం సకాలంలో నిధులు చెల్లించకపోవడంతో, కూలీలకు నెలల తరబడి బకాయిలుంటున్నాయి.

బిల్లులు సకాలంలో చెల్లించడం లేదంటూ రాష్ట్రానికి చెందిన కాంట్రాక్టర్లు సైతం హైకోర్టుకు వెళ్లారు. ఆ బిల్లులన్నీ చెల్లించాలని న్యాయస్థానం రాష్ట్రాన్ని ఆదేశించింది. దీనిపై రాష్ట్రప్రభుత్వం 102 రివ్యూ పిటిషన్లు దాఖలు చేయగా, వాటిని మంగళవారం కొట్టివేసింది.

కరోనా కాలంలో వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలకు నరేగా సంజీవనిగా మారింది. నగరాల్లో పనులు లేక, బతకలేక కాలినడకన బయల్దేరిన కష్టజీవికి స్వగ్రామంలో ఇంత కూడు పెట్టింది ఈ చట్టమే. ఆ పరిస్థితుల్లో 389 కోట్ల పనిదినాలను కల్పించింది. ఆ తరువాత ఏడాది కేంద్రం పని దినాలను 363 కోట్లకు తగ్గించేసింది. 2022-23 బడ్జెట్‌లో రూ.73 వేల కోట్లే కేటాయించారు. ఇది 2021-22 సవరించిన అంచనాల కంటే 25 శాతం తక్కువ. వామపక్షాలు అధికారంలో ఉన్నప్పుడు త్రిపురలో పట్టణ ప్రాంతాల్లో సైతం ఉపాధి హామీ అమలు చేశారు. దేశవ్యాప్తంగా పట్టణాల్లో ఈ చట్టాన్ని అమలు చేయాలని వామపక్షాలు, ప్రగతిశీలురు డిమాండ్ చేస్తున్నారు. తాజాగా నియమించిన అమర్‌జిత్ సిన్హా నేతృత్వంలోని కమిటీకి ఇచ్చిన మార్గదర్శకాలను బట్టి చూస్తే ఈ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నాలే కనిపిస్తున్నాయి. ఈ కమిటీ జనవరి నాటికి నివేదిక ఇస్తే, బడ్జెట్‌లో ఈ చట్టానికి కేటాయిస్తున్న నిధులకు మరింతగా కోతపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. కేంద్రం లెక్కల ప్రకారమే దేశంలో 23 కోట్ల మంది పేదరికంలో మగ్గుతున్నారు. మోడీ సర్కారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదల సంఖ్య పెరుగుతూనే ఉందని గణాంకాలన్నీ ఘోషిస్తున్నాయి. కేంద్రం కుతంత్రాలను తిప్పికొట్టి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు వ్యవసాయ కార్మికులు, పేదలతోపాటు పట్టణ పేదలు కూడా ఉద్యమించాలి.

మంచి మాట

చివరి వరకు పోరాడగలిగే
ధైర్యం వుంటేనే
ఎలాంటి పరిస్థితుల మధ్య అయినా
విజయం సాధించవచ్చు.
- చేగువేరా

గురజాడకు ఒక కొత్త సమస్య వచ్చిపడింది

సందర్భం

రాచపాళెం చంద్రశేఖరరెడ్డి

గురజాడ అప్పారావు గారు 1862లో పుట్టి 1915లో మరణించారు. 53 ఏళ్ళు బతికారు. అనేక వ్యాపకాల నడుమ అనారోగ్యంతో సహజీవనం చేస్తూ 1600 పుటలు రచనలు చేశారు. దాదాపు మూడు దశాబ్దాలు రచనా జీవితం గడిపారు. ఆయన సాహిత్యం కొందరికి ఖేదం, కొందరికి మోదం కలిగించింది. ఖేదం పొందినవారు గురజాడ కవే కాదనీ, అకవి అనీ తూలనాడారు. అంతేకాదు ఆయన కన్యాశుల్కం నాటకం రాయనేలేదనేశారు. ఇంకా కన్యాశుల్కం నాటకమే కాదనేశారు. నిండు చెరువులో నీళ్ళ లేవు అనడమంటే ఇదే. ఇది గురజాడ వలన ఖేదం పొందినవాళ్ళలో మొదటి తరం వారి లీలలు. రెండో తరం వాళ్ళు గురజాడ సంస్కృతీ విధ్వంసకుడనీ, ఆయన పిరికివాడనీ, ఆయన సాహిత్యంలో దేశభక్తే లేదనీ హీనంగా మాట్లాడారు. అయ్యో పాపం అన్నవాడిని పాపిష్టి వాడా అని తిట్టినట్లు "దేశమును ప్రేమించుమన్నా" అన్నరచయితను దేశభక్తుడు కాదని నిరసించారు మన సహృదయ శిఖామణులు. సరే వాళ్ళంతా సంప్రదాయ వాదులు, గురజాడ ఆధునికత వాళ్ళకు నచ్చలేదు గనుక, వాళ్ళు ఆయనను ఈసడించారు అనుకుందాం. ప్రజాదృక్పథం గలవాళ్ళు కూడా కొందరు ఆయనను ఆయన కులం దృష్టితోనే చూచి అందులో బిగించే ప్రయత్నం చేశారు. ఆయనేమో బ్రాహ్మణ్యం ఎంత పతనం అయిందో చూపించారు. వర్ణ ధర్మం అధర్మ ధర్మం అని తీర్పునిచ్చిన రచయితను ఆయన కులంలో బిగించడం న్యాయమేనా? రాజుకూ దళిత అమ్మాయికీ ప్రేమ పెళ్ళి జరిపించిన రచయితను ఆయన కులం చట్రంలో బిగించడం ఉచితమేనా? ఆయన సాహిత్యం వల్ల మోదం పొందినవారు గురజాడను అక్కున చేర్చుకున్నారు. ఆయనను తమకు తాత్విక మూలపురుషునిగా చేసుకున్నారు. గురజాడను శాస్త్రీయంగా విశ్లేషిస్తూ, ప్రజారచయితగా ప్రచారం చేస్తూ, ఆయన సాహిత్యం వల్ల ఖేదం పొందినవాళ్ళను పూర్వపక్షం చేస్తున్నారు. ఇది ఒక యుద్ధం. ఈ యుద్ధం దాదాపు నూరేళ్ళుగా సాగుతున్నది.

నేడు గురజాడ వర్ధంతి

గురజాడ భావజాలంతో ఏకీభావం లేనివాళ్ళు ఆయన పేరుతో సంస్థను స్థాపించడం, ఆయన భావజాలంతో ఏకీభావం లేని వాళ్ళకు పురస్కారాలివ్వడం విడ్డూరం. ఒక సాహిత్య సంస్థను పెట్టుకునే హక్కు, ఆ సంస్థ ద్వారా తాము అర్హులని భావించిన వారికి పురస్కారాలిచ్చే హక్కు ఎవరికైనా ఉంటుంది. అయితే ఆ హక్కును ఉపయోగించుకొనేవాళ్ళు ఏ రచయిత పేరుతో తాము సంస్థను పెట్టుకున్నారో, ఆ రచయితను అవమానించే విధంగా కార్యక్రమాలు చేయడం మంచిదికాదు. ఇది ఆ రచయిత భావజాలానికీ, ఆ రచయిత ఉద్యమానికీ ద్రోహం చేయడమే అవుతుంది. ఇది క్షమించరాని తప్పు. ఈ తప్పుకు పాల్పడడం మంచిదికాదు. పైగా ప్రశ్నించిన వాళ్ళ మీద ఎదురుదాడి చేయడం ఇంకా తప్పు.

ఈ యుద్ధం ఇలా సాగుతుండగా ఇప్పుడు గురజాడకు మరో సమస్య వచ్చి పడింది. అదేమంటే నీ వేలితో నీ కళ్ళనే పొడుస్తాం అనే వర్గం, ఎగిరే పేల పిండిని కృష్ణార్పణం అనే వర్గం ఒకటి అవతరించింది. గురజాడ భావజాలంతో ఏమీ సయోధ్య లేని వర్గం ఒకటి ఆయన పేరుతో ఒక సంస్థను స్థాపించి, ఆయన భావజాలంతో ఏ కోశానా ఏకీభవించని వాళ్ళకు పురస్కారాలివ్వడం మొదలుపెట్టింది. ఇది ఈ శతాబ్దపు తలకిందులు అద్భుతం. సాధారణంగా మనకు నచ్చని భావజాలంగల రచయిత మన ఊరివాడైనా, మన కులం వాడైనా, మన మతం వాడైనా, మన ప్రాంతం వాడైనా మనం అతనిని దూరం పెడతాం. దగ్గరికి రానీయం. గురజాడ వ్యతిరేకులు రెండు తరాల వాళ్ళు అలాగే చేశారు. వాళ్ళ ఆలోచనలు తిరోగమనమైనవైనా వాళ్ళు నిజాయితీపరులు. వాళ్ళతో ఏకీభవించని వాళ్ళు కూడా ఈ విషయాన్ని ఆమోదిస్తారు. కానీ గురజాడ భావజాలంతో ఏకీభావం లేనివాళ్ళు ఆయన పేరుతో సంస్థను స్థాపించడం, ఆయన భావజాలంతో ఏకీభావం లేని వాళ్ళకు పురస్కారాలివ్వడం విడ్డూరం. ఒక సాహిత్య సంస్థను పెట్టుకునే హక్కు, ఆ సంస్థ ద్వారా తాము అర్హులని భావించిన వారికి పురస్కారాలిచ్చే హక్కు ఎవరికైనా ఉంటుంది. అయితే ఆ హక్కును ఉపయోగించుకొనేవాళ్ళు ఏ రచయిత పేరుతో తాము సంస్థను పెట్టుకున్నారో, ఆ రచయితను అవమానించే విధంగా కార్యక్రమాలు చేయడం మంచిదికాదు. ఇది ఆ రచయిత భావజాలానికీ, ఆ రచయిత ఉద్యమానికీ ద్రోహం చేయడమే అవుతుంది. ఇది క్షమించరాని తప్పు. ఈ తప్పుకు పాల్పడడం మంచిదికాదు. పైగా ప్రశ్నించిన వాళ్ళ మీద ఎదురుదాడి చేయడం ఇంకా తప్పు.

గురజాడ పేరుతో ఒక సంస్థ పెట్టాలన్నా, ఆ సంస్థతో గౌరవం పొందాలన్నా గురజాడ రచనా తత్వంతో మనం ఏకీభవించగలగాలి. గురజాడ రచనా తత్వం ఏమిటి? ఆయన సాహిత్యంలో ఆయన ఏయే ప్రతిపాదనలు చేశారు? ఆయన సామాజిక స్వప్నం ఏమిటి? ఆయన విమర్శించిన సామాజికాంశాలు ఏమిటి? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పుకోవాలి.

గురజాడ ఆధునిక సమాజ స్వాప్నికుడు. ప్రవచనకారులు రకరకాల వ్యాఖ్యానాలతో ప్రచారం చేసే పురాణాలేవీ ఆధునిక సమాజాన్ని కోరుకోవు. అవి మధ్యయుగ సమాజాన్ని వైభవీకరించాయి. అవి ప్రచారం చేసింది రాచరిక, భూస్వామ్య సమాజం. వర్ణాధిక్య పురుషాధిక్య సమాజం. మత సమాజం. గురజాడ కోరుకున్నది ప్రజాస్వామ్య సమాజం. మత రహిత, వర్ణరహిత సమాజం. స్త్రీపురుష సమానత్వ సమాజం. పురాణం పాలకవర్గం వైపు నిలబడుతుంది. అవి చెప్పే కథలు, బోధించే నీతులు ప్రజలను దేవునికీ, రాజుకూ విధేయులుగా మార్చేది. రాజును చరిత్ర నిర్మాతగా పురాణాలు ప్రచారం చేస్తాయి. గురజాడ మనిషే చరిత్ర నిర్మాత అని చెప్పారు. మనిషి కష్టసుఖాలకు మనిషే కారణమని చెప్పాడు. కొండకోనల్లో దేవుని వెతకడం కన్నా ఎదురుగా కనిపించే మనిషిని నమ్ముమంటారు. ఇలాంటి తేడాలు పురాణాలకూ, గురజాడకు మధ్య ఉన్నాయి. అందువల్ల పురాణ ప్రవచనకారులకూ గురజాడకూ పొందిక కుదరదు. గురజాడ తొలి దశలోనో, తర్వాత సందర్భానుసారంగానో కొన్ని భావవాద మాటలు ఉపయోగించినా అవి ఆయన చివరి భావజాలానికి ప్రాతినిధ్యం వహించవు. రీవారాణి 1907లో ఊటీ మీద పాటలు రాయమంటే గురజాడ 'నీలగిరి పాటలు' పేరుతో ఆరు పాటలు రాశారు. కన్యాశుల్కం నాటకంలో సౌజన్యారావు పంతులు మధురవాణికి భగవద్గీతను బహూకరించాడు. పూర్ణమ్మ దుర్గలో కలిసిపోయినట్లు చెప్పారు. అందువల్ల గురజాడ భౌతికవాది కాడు, భక్తుడు, మా వాడే అని చంకలు గుద్దుకోవడం ఆత్మానందమేగానీ శాస్త్రీయమైన వాదం కాదు.

'మనిషి కవిత రాసిన గురజాడ పురాణ ప్రవచనకారుల పాలిటి సింహం కదా! అందువల్ల గురజాడ బొమ్మను ఉపయోగించుకొని ఆయన భావజాల విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడడం ఏమాత్రం గౌరవనీయమైన పని కాదు. వర్ణ ధర్మాలను ప్రచారం చేసిన పురాణాలకూ, "వర్ణ ధర్మ మధర్మ ధర్మంబే" అన్న గురజాడకూ ఎక్కడ పొత్తు? గురజాడ పేరుతో సంస్థను స్థాపించిన వాళ్ళు గానీ, ఆ సంస్థ ఇచ్చే గౌరవం పొందేవాళ్ళు గానీ విజయనగరం లోని గురజాడ ఇంటి ముందు నిలబడి "వర్ణ ధర్మ మధర్మ ధర్మంబే" అని నినదించగలరా? "మతములన్నియు మాసిపోవును జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును" అని విజయనగరంలో ఒక ఎత్తైన కోట మీదినుంచి ప్రకటించగలరా? "మగడు వేల్పన పాత మాటది ప్రాణసఖుడ నేను" అనే మాటను విజయనగరంలోని మహిళలను సమావేశపరిచి ప్రకటించగలరా?

'వెన్ బుద్ధిజమ్ వజ్ స్టాంప్డ్ అవుట్, ఇండియా కమిటెడ్ రెలిజియస్ సూసైడ్' అనే గురజాడ అభిప్రాయాన్ని విజయనగరం జిల్లాలో ఏదైనా బుద్ధక్షేత్రం ఉంటే అక్కడ కరపత్రంగా పంచిపెట్టగలరా? "దళితుడు ఎదురైతే ఆలింగనం చేసుకోని వాడు మనిషెలా అవుతాడు?" అన్న ప్రశ్నను ఆధిపత్య కులాల నివాస ప్రాంతాలలో ప్రచారం చేయగలరా?

పౌరకచుక్క ప్రమాదకారి కాదు. 'సంఘసంస్కరణ ప్రయాణ పతాక', 'దూరపు బంధువు' అనే నిర్వచనాలను జ్యోతిష్కుల ఇళ్ళ ముందు ప్రకటించగలరా? ఊరికే చెలామణి ఉందిగదాని గురజాడ పేరు పెట్టుకొని సంస్థను నెలకొల్పడం, దాని ద్వారా గురజాడ భావజాలానికి భిన్నమైన భావజాలం గలవాళ్ళను గౌరవించడం ఎవరికీ గౌరవం కాదు. గురజాడకు అవమానకరమైన పనులు చేయకండి దయచేసి. ఆ సంస్థకు వేరే పేరు పెట్టుకోండి.

గురజాడ వెన్నెల విహారి కాడు. నిప్పు కణం మీద సంచారి. గురజాడ విదూషకుడు కాదు. విజ్ఞుడు. గురజాడ యథాతథ వాది కాడు. మార్పు వాది. గురజాడ కాలక్షేపం వాది కాడు. కర్కశమైన వాస్తవిక వాది. ఆయన పేరు మీద ఒక సంస్థను పెట్టాలన్నా, ఆ సంస్థ గౌరవం స్వీకరించాలన్నా "అన్నీ వేదాల్లో వున్నాయష" అనే అధిక్షేపాన్ని ఆమోదించే నిజాయితీ, ధైర్యం కావాలి.

(వ్యాసకర్త ప్రజాశక్తి బుక్‌హౌస్ గౌరవ సంపాదకులు)

★

గుజరాత్‌లో గెలుపు కోసం బిజెపి ఆరాటం

విశ్లేషణ

సుబోధ్ వర్మ

గుజరాత్‌లో ఏం జరుగుతుందో ముందుగానే ఊహించినప్పటికీ...నవంబర్ 10వ తేదీన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను న్యూఢిల్లీలో ప్రకటించినప్పుడు...రాజకీయ పరిశీలకులు ఆశ్చర్యపోయారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం (వ్యాసం రాసే నాటికి), 182 మంది సభ్యులు గల శాసనసభకు ప్రకటించిన 160 మంది అభ్యర్థుల్లో 38 మంది కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపి లో చేరిన వారే ఉన్నారు. అదే విధంగా 38 మంది సిట్టింగ్ శాసనసభ్యులకు టిక్కెట్లు ఇవ్వకుండా నిరాకరించారు. విజయ్ రూపానీ వంటి మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రులు కొందరు ఢిల్లీ లోని అధిష్టానం సలహా మేరకు ప్రస్తుత ఎన్నికల్లో పోటీ నుంచి స్వచ్ఛందంగానే తప్పుకున్నారు.

2017 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నాయకునిగా ఉన్న విజయ్ రూపానీని తన మంత్రివర్గంతో సహా రాజీనామా సమర్పించాలని సెప్టెంబర్ 11న అధిష్టానం ఆదేశించి, ఆ స్థానాన్ని ఎవరూ ఊహించని రీతిలో భూపేంద్ర పటేల్‌కు కట్టబెట్టడంతో పాటు కొత్త వ్యక్తులను మంత్రివర్గం లోకి తీసుకున్నారు. ఈసారి గుజరాత్‌లో గెలుపు అంత తేలిక కాదనే విషయాన్ని బిజెపి అగ్రనేతలు పసిగట్టారు. ముఖ్యమంత్రిని, మంత్రివర్గ సభ్యుల్ని మార్చడం అనేది దీర్ఘకాలంగా బిజెపి వ్యూహంలో భాగంగా ఉంటూ వస్తున్నది. 2018లో బిజెపి మొదటిసారిగా ఉత్తర ఈశాన్య రాష్ట్రమైన త్రిపురలో విజయం సాధించింది. ఇప్పుడు అక్కడ తిరిగి తన అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఇటీవల కాలంలో అసాధారణ రీతిలో అక్కడి ముఖ్యమంత్రిని మార్చింది. ఇతర అనేక రాష్ట్రాల్లో కూడా ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పుడు పాలనాపరమైన మార్పులను చేపడుతున్నది. ఎంతగా అంటే, కోవిడ్ మహమ్మారి నిర్వహణ, ఇతర సమస్యలపై విమర్శలను తగ్గించడానికి...ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం కూడా జులై 2021లో అనేక మంది సీనియర్లను, ప్రముఖులను తొలగించింది. అనేక రకాల ప్రక్షాళనలను చేపట్టింది.

గుజరాత్‌లో 1996-98 మధ్య కాలంలో చీలిక నాయకుడైన శంకర్ సింగ్ వాఘేలా నాయకత్వంలోని పాలనా కాలాన్ని మినహాయిస్తే...1995 నుండి నిరంతరాయంగా బిజెపి పాలన సాగిస్తోంది. అలాంటి చోట ఈసారి ఎన్నికల్లో గెలిచేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందా పార్టీ. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలోని ఉన్నత స్థాయి అధికారులను మార్చడం ఆ పార్టీలో నెలకొన్ని భయాందోళనలకు సంకేతం.

మోడీ సందర్శనలు, వాగ్దానాలు

ఎన్నికల కంటే ముందే రాష్ట్రంలో హిందూత్వ ఓట్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోని ఓటర్లను తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. 2002 హింసాకాండ తర్వాత గుజరాత్ లోని ముస్లింలు చాలా అట్టడుగున ఉన్నారు. ఆ తర్వాత కూడా సంవత్సరాల తరబడి వారి పట్ల వివక్షాపూరితంగా వ్యవహరించారన్న విషయాన్ని విస్మరించకూడదు. అయితే, ప్రజల్లో అసంతృప్తి మరోవిధంగా ముందుకు వస్తుందేమోనన్న బెంగ బిజెపిలో వుంది. అందుకే ఈ ఎన్నికల్లో తన హిందూత్వ పునాది చెదిరిపోకుండా ఉండేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నది.

మార్చి 2022 నుండి మొదలుకొని ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికే తన స్వరాష్ట్రాన్ని 12 దఫాలు సందర్శించారు. గత ఆరు నెలల్లోనే (జూన్ నుంచి) 10 సార్లు సందర్శించారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రకటించి, బిజెపి మళ్ళీ అధికారం చేపట్టడానికి అవసరమైన మెజారిటీ సాధించిన మరుసటి రోజున మోడీ మొదటిసారి అంటే మార్చి 11, 12 తేదీల్లో గుజరాత్‌లో పర్యటించారు. ఆ పర్యటనలో భాగంగా అహ్మదాబాద్‌లో, ఆ పక్కనున్న గాంధీనగర్‌లో రోడ్ షోలు నిర్వహించి... పొంగి పొర్లుతున్న ఉత్సాహంతో గుజరాత్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికల విజయంతో ప్రయోజనం పొందే స్పష్టమైన సూచిక ఇది.

రోడ్ షోలు, బహిరంగ సభలు, సమావేశాలతో పాటుగా తన స్వంత రాష్ట్రానికి రూ. 1.18 లక్షల కోట్లతో ప్రాజెక్టులను నిర్మించ తలపెట్టినట్లు ప్రధాని అప్పటికే ప్రకటించారని మీడియా నివేదికల ఆధారిత అంచనా ఒకటి సూచిస్తున్నది. ఇది ఆయనకు కొత్తేమీ కాదు. బిజెపి ఎన్నికల వ్యూహంలో భాగంగా ఆయన ఆ విధమైన ప్రకటనలు చేస్తున్నారు. ఆ వాగ్దానం పని చేస్తుందా లేదా అనేది అనిశ్చితం. ఎందుకంటే, అలాంటి ప్రకటనలు, ప్రారంభోత్సవ వేడుకలు చేసుకున్న బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు లాంటి రాష్ట్రాల్లో బిజెపి గెలవలేదు కానీ ఇతర అనేక రాష్ట్రాల్లో గెలిచింది.

అయితే ఈ ప్రకటనల ప్రధాన లక్ష్యం, ప్రధానమంత్రికి ప్రజల్లో మంచి ప్రచారాన్ని సాధించడం. అయినా, బిజెపి కి ఓట్లు సంపాదించిపెట్టే ఏకైక వ్యక్తి నరేంద్ర మోడీనే. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో, "మీరు ఓటు వేయడానికి వెళ్లినపుడు, బిజెపి అభ్యర్థిని గుర్తుంచుకోవాల్సిన అవసరం లేదు. కేవలం 'కమలం' గుర్తును మాత్రమే గుర్తుంచుకోండి. నేను మీ ముందుకు 'కమలం' గుర్తుతో వచ్చాను. మీరు 'కమలం' గుర్తును ఎక్కడ చూస్తే, అదే బిజెపి, మోడీ మీ దగ్గరకు వచ్చాడని అర్థం" అని బహిరంగంగా ప్రకటించారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా చెప్పుకుంటున్న ఒక పార్టీకి చెందిన నాయకుడు, దేశానికి ప్రధాన మంత్రి, తాను తప్ప ఎవరిదీ ఏమీ లేదని ఓటర్లకు చెప్పాల్సి రావడం వింతగానూ, అసహజంగానూ, అసాధారణంగానూ ఉంది.

డిసెంబర్ 5, 8 తేదీల్లో జరగనున్న ఎన్నికలకు వారం, పది రోజులకు ముందు కూడా (ఎన్నికల నిబంధనలు ఉన్న కారణంగా వివిధ ప్రాజెక్టుల ప్రకటనలు ఆగినప్పటికీ) మోడీ గుజరాత్‌లో మరికొన్ని ఎన్నికల ప్రచార పర్యటనల్లో పాల్గొంటారు.

హిందూత్వ కార్డు

బిజెపి హిందూత్వ పాలనా నమూనాను రూపొందించి, నిర్మించిన ఒక ప్రయోగశాల గుజరాత్. రాష్ట్రంలో ముస్లింలపై హింసాకాండ జరిగిన రెండు దశాబ్దాల తర్వాత కూడా ఎన్నికలు సమీపించిన ప్రతిసారీ పాలక పార్టీ తన మతోన్మాద ఎత్తుగడలను ప్రయోగిస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఈసారి ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా 2002 బిల్కిస్ బానో కేసులో గ్యాంగ్ రేప్, హత్యలకు పాల్పడిన 11 మంది నేరస్థులను ఈ సంవత్సరం ఆగస్టు నెలలో సత్ప్రవర్తన గలవారనే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. వారు వాస్తవానికి జీవిత ఖైదు శిక్షను అనుభవిస్తున్నారు. కేంద్రం కూడా వారి విడుదలను అంగీకరించిందని తరువాత తెలిసింది. ఇలాంటి చర్యల పట్ల తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నప్పటికీ, ఇవి హిందూత్వ భావాలను ముందుకు తీసుకు పోయేందుకు దోహదం చేస్తున్నట్టు కనపడుతుంది.

తరువాత, రాష్ట్రంలో ఉమ్మడి పౌర స్మృతిని 'అమలు చేసేందుకు' ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది. ఇది ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి నాయకత్వంలోని హిందూత్వ మద్దతుదారులకు ఆసక్తికరమైన విషయం. ఇది మైనారిటీలను బోనులో పెట్టే నినాదంగా మారింది. ఇటీవల కాలంలో కొన్ని బిజెపి పాలిత రాష్ట్రాలు అదే విధమైన ప్రకటనలు చేశాయి. పౌరసత్వ సవరణ చట్టం కింద గుజరాత్ లోని ఆనంద్, మెహ్‌సానా జిల్లాల్లో పౌరసత్వం మంజూరు చేసే అధికారాన్ని ఆ జిల్లాల కలెక్టర్లకు కట్టబెడుతూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఇటీవల ఒక ప్రకటన జారీ చేసింది. ఈ చట్టం ముస్లిమేతర మత విశ్వాసాలు గల వారికి పౌరసత్వాన్ని వేగంగా మంజూరు చేస్తుంది... కాబట్టి దేశ వ్యాప్తంగా ముస్లింల పట్ల వివక్షతతో కూడిన వ్యతిరేకతను ఇది వేగంగా కూడగట్టింది.

ఈ బహిరంగ ప్రకటనలు ఏం సాధించాలనుకుంటున్నాయో చాలా స్పష్టంగా తెలుస్తున్నది. ఎన్నికల కంటే ముందే రాష్ట్రంలో హిందూత్వ ఓట్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోని ఓటర్లను తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. 2002 హింసాకాండ తర్వాత గుజరాత్ లోని ముస్లింలు చాలా అట్టడుగున ఉన్నారు. ఆ తర్వాత కూడా సంవత్సరాల తరబడి వారి పట్ల వివక్షాపూరితంగా వ్యవహరించారన్న విషయాన్ని విస్మరించకూడదు. అయితే, ప్రజల్లో అసంతృప్తి మరోవిధంగా ముందుకు వస్తుందేమోనన్న బెంగ బిజెపిలో వుంది. అందుకే ఈ ఎన్నికల్లో తన హిందూత్వ పునాది చెదిరిపోకుండా ఉండేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నది.

ప్రజల్లో అసంతృప్తి

"గుజరాత్ మోడల్" విఫలమైందని రుజువు చేసే పరిణామాలు గడచిన ఐదేళ్లలో చోటుచేసుకున్నాయి. గత ఎన్నికల సమయంలో (2017) పటీదార్ ఆందోళన చాలా ఉధృతంగా నడుస్తున్నది. దీనికి నాయకత్వం వహించిన యువ నేత హార్దిక్ పటేల్‌ను ఆ తరువాత బిజెపి ప్రభుత్వం జైలులో పెట్టింది. జైలు నుండి విడుదలైన తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరాడాయన. కానీ చివరికి ఇప్పుడు ఈ ఎన్నికల్లో కాషాయ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు. పంట పెట్టుబడి ఖర్చులు పెరిగి, పంటకు మద్దతు ధర పొందకుండా నష్టపోయిన రైతుల అసంతృప్తి వ్యక్తీకరణే ఈ పటీదార్ ఆందోళన. అక్కడ వ్యవసాయ కూలీలు, పారిశ్రామిక కార్మికులు అతి తక్కువ కనీస వేతనాలు పొందుతున్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ప్రభుత్వం చెప్పుకుంటున్నప్పటికీ... తక్కువ వేతనాలు, ఇబ్బందికర పని ప్రాంతాలు, ఉద్యోగ అభద్రత...పలు రకాల అపరిష్కృత సమస్యలతో పారిశ్రామిక కార్మికులు సతమతమవుతున్నారు.

కోవిడ్ మహమ్మారిని నిరోధించడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణ తీరు పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. జనవరి 17, 2022 నాటికి కోవిడ్ కారణంగా 10,164 మంది మరణించారని గుజరాత్ అధికారికంగా ప్రకటించింది. అయినప్పటికీ ఆ తరువాత (ఫిబ్రవరి 3, 2022 నాటికి) 1,02,203 దరఖాస్తులు అందాయనీ, అందుకుగాను 87,045 దరఖాస్తులను ఆమోదించి...82,605 కుటుంబాలకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించినట్లు రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా సుప్రీంకోర్టులో ఒప్పుకుంది. ఈ విషాదానికి రాష్ట్ర ప్రభుత్వ అస్తవ్యస్త ఆరోగ్య సంరక్షణా విధానం, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరులే కారణాలు. విజయ్ రూపానీని ముఖ్యమంత్రిగా తొలగించడానికి ఇదే ప్రధాన కారణమని తెలుస్తోంది. ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన నిధుల లేమి ప్రజలను, ముఖ్యంగా అణగారిన వర్గాలను వెంటాడుతున్నది.

దళితులు, ఆదివాసీలు, ముస్లింలు కూడా తీవ్రమైన కష్టాలను, వివక్షతను ఎదుర్కొంటున్నారు. ఈ వర్గాలకు చెందిన ప్రజలు ప్రతిపక్ష పార్టీల వైపు ఆకర్షితులవుతున్నారని పరిశీలకులు భావిస్తున్నారు. గుజరాత్ అత్యంత ఎక్కువగా పట్టణీకరణ చెందిన రాష్ట్రం. 2011 జనాభా లెక్కల ప్రకారం గుజరాత్ జనాభాలో సుమారు 43 శాతం ప్రజలు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. పట్టణ స్థానిక సంస్థలు అవినీతి, శిక్షల లేమితో పని చేస్తున్నాయనడానికి మోర్బీ వంతెన విషాదం ఒక సూచన. ప్రజలు రాష్ట్రం లోని పాలక పార్టీ పట్ల బాగా ఆగ్రహంతో ఉన్నారు. తీవ్ర అసంతృప్తితో ఉన్న వివిధ స్రవంతులకు చెందిన ప్రజలు ఒక ప్రత్యామ్నాయం కోసం అన్వేషిస్తున్నారు. ఈ అన్వేషణ బిజెపి వర్గాల్లో భయానికి కారణభూతమైంది.

('న్యూస్ క్లిక్' సౌజన్యంతో)

కవిత్వం

నాణ్యత లోపించిన గోరుముద్దలు!

జగనన్న గోరుముద్దలు తిన్న పాఠశాల విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో చోటు చేసుకుంటున్నాయి. నిర్వాహకులకు బిల్లులు చెల్లించకపోవడంతో వారు నాసిరకం పదార్థాలతో మమ అనిపిస్తున్నారు. వండి వడ్డించే వారికి వేతనాలు కూడా సరిగా ఇవ్వడం లేదు! నాడు-నేడు, విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు అంటూ పత్రికల్లో భారీ ప్రకటనలు గుప్పిస్తున్న పాలకులు వాస్తవ పరిస్థితిని గుర్తించి గోరుముద్దలు కాస్త నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. బిల్లులు సకాలంలో చెల్లిస్తే ఈ దుస్థితి చాలావరకు తొలగిపోతుంది.

- జి. భారతీ దేవి,
ఏలూరు,ఏలూరు జిల్లా.

లోకాయుక్త జోనల్ కార్యాలయాలేవి?

రాష్ట్రంలోని కోస్తా ప్రాంతం ప్రజల సౌలభ్యం కోసం విజయవాడ, విశాఖపట్నంలలో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి సంవత్సర కాలం గడచిపోయింది. అయినా ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి స్పందన లేదు. లోకాయుక్త కోరినా లోకాయుక్త జోనల్ కార్యాలయాలనే ఏర్పాటు చేయలేని పాలకులు మూడు రాజధానులు నిర్మిస్తారా? మూడు రాజధానులు, పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను ఎందుకు విజయవాడ, విశాఖలో ఏర్పాటు చేయలేకపోయారో ప్రజలకు చెప్పాలి! రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా బేషుగ్గా ఉందని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇంకా ఆలస్యం చేస్తే ఆయన విశ్వసనీయత మరింత తగ్గే ప్రమాదం ఉంది!

- జి.ఆర్.కృష్ణ,
ముస్తాబాద, కృష్ణా జిల్లా.

సెషన్స్ కోర్టు ఉత్తర్వుల పొడిగింపు

ప్రజాశక్తి-అమరావతి

టెన్త్ పేపర్ల లీకేజీ కేసులో మాజీ మంత్రి పి.నారాయణ ఈ నెల 30లోగా లొంగిపోవాలని సెషన్స్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. ఈ మేరకు జస్టిస్ రావు రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. తొలుత ప్రభుత్వం తరపున అదనపు ఏజీ పి.సుధాకర్‌రెడ్డి హైకోర్టులో వాదిస్తూ, టెన్త్ పేపర్ల లీకేజీ కేసులో పిటిషనర్ నారాయణ విద్యా సంస్థల అధిపతి, మాజీ మంత్రి పి. నారాయణ విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని చెప్పారు. నారాయణకు రిమాండ్ తిరస్కరిస్తూ, బెయిల్ మంజూరు చేయడం ద్వారా మెజిస్ట్రేట్ నిర్ణయం చట్ట వ్యతిరేకమన్నారు. ఫలానా సెక్షన్లు వర్తించవని చెప్పడం చెల్లదన్నారు. మెజిస్ట్రేట్ ఇచ్చిన బెయిలును రద్దు చేస్తూ సెషన్స్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను నారాయణ సవాల్ చేసిన కేసులో మంగళవారం ఆయన వాదించారు. ప్రభుత్వ వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది.

ఎబి పిటిషన్ డిస్మిస్

సీనియర్ ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు సస్పెన్షన్ కాలానికి జీతభత్యాలు చెల్లించాలన్న హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయలేదంటూ చీఫ్ సెక్రటరీ సమీర్ శర్మపై దాఖలు చేసిన కోర్టు ధిక్కార పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. ఈ దశలో సిఎస్ చర్యలు ఉద్దేశపూర్వక ఉల్లంఘనగా పరిగణించలేమని స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ డివివిఎస్ సోమయాజులు, జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి డివిజన్ బెంచ్ మంగళవారం తీర్పు చెప్పింది. ఎబి తరపున సీనియర్ లాయర్ బి.ఆదినారాయణరావు వాదిస్తూ, సస్పెన్షన్ రెండేళ్లకు మించి ఉండరాదని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కాబట్టి సస్పెన్షన్ కాలానికి జీతభత్యాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. దీనిపై సీఎస్ తరపు న్యాయవాది వి.మహేశ్వరరెడ్డి ప్రతివాదన చేస్తూ ఎబిపై కేసు విచారణ తుది దశకు చేరిందన్నారు. ప్రస్తుతం సర్వీసులోకి తీసుకున్నట్లు తెలిపారు. విచారణ జరిగే ప్రభుత్వ ఉద్యోగికి పూర్తిస్థాయి జీత భత్యాలు చెల్లించాలో ప్రభుత్వ అభీష్టమన్నారు.

గుజరాత్‌లో తొలి అంకానికి తెర

ఓటుహక్కు వినియోగించుకోనున్న 2,39,76,670

అహ్మదాబాద్ : అహ్మదాబాద్ : గుజరాత్ తొలి దశ శాసనసభ ఎన్నికల ప్రచారానికి మంగళవారంతో తెరపడింది. బిజెపి, కాంగ్రెస్, ఆమాద్మీ పార్టీ హోరాహోరీగా ప్రచారం సాగించాయి. వామపక్షాల అభ్యర్థులు ప్రజా సమస్యలను అజెండాగా చేసేలా తమ ప్రచారాన్ని నిర్వహించాయి. తొలి దశలో 89 అసెంబ్లీ స్థానాలకు డిసెంబర్ 1న గురువారం నాడు పోలింగ్ జరగనుంది. మిగిలిన 93 స్థానాలకు డిసెంబరు 5న పోలింగ్ జరుగుతుంది.

తొలి విడతలో దక్షిణ గుజరాత్, కచ్ – సౌరాష్ట్ర ప్రాంతాల్లోని 19 జిల్లాలకు సంబంధించిన 89 శాసనసభ స్థానాల్లోనూ బిజెపి, కాంగ్రెస్ పోటీ పడుతుండగా, ఆమాద్మీ పార్టీ 88 స్థానాల్లో అభ్యర్థులను బరిలో నిలిపింది. ఆఖరు గడియలో సూరత్ తూర్పు స్థానం నుంచి ఆమాద్మీ పార్టీ నేత తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. మాయావతి నేతృత్వంలోని బిఎస్పీ 57 స్థానాల్లోనూ, భారతీయ ట్రైబల్ పార్టీ (బిటిపి) 14 స్థానాల్లోనూ, సమాజ్ వాదీ పార్టీ 12 చోట్ల, సిపిఎం నాలుగు స్థానాల్లోనూ, సిపిఐ రెండు స్థానాల్లోనూ తొలి విడతలో పోటీ చేస్తున్నారు. వీరుగాక 339 మంది స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. మొత్తం 788 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో 718 మంది పురుషులు కాగా, 70 మంది మహిళలు. గుజరాత్‌లో సాధారణంగా బిజెపి, కాంగ్రెస్ మధ్యే ద్విముఖ పోరు ఉండేది. ఈ దఫా ఎన్నికల్లో ఆమాద్మీ పార్టీ ప్రవేశంతో త్రిముఖ పోటీ నెలకొంది. వామపక్షాలు సైతం ఈ సారి తమకు పట్టున్న కేంద్రాలపై ప్రధానంగా దృష్టి నిలిపాయి.

తొలి దశలో ఇసుదన్ గద్వీ, పరుషోత్తం సోలంకి, కుంవర్జీ భవలియా, కాంతిలాల్ అమ్రుతియా, వివబ జడేజా, గోపాల్ ఇటాలియా వంటి ప్రముఖులు పోటీలో ఉన్నారు. ఇసుదన్ గద్వీ ఆమాద్మీ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఈ ఎన్నికల్లో తలపడుతున్నారు. కునవర్జియా ఆరుసార్లు గెలిచిన ఎమ్మెల్యే కాగా కాంతిలాల్ అమ్రుతియా ఇటీవల జరిగిన మోర్బీ వంతెన కుప్పకూలిన ఘటనలో సహాయక చర్యల్లో పాల్గొని మంచి పేరు పొందారు. ఇక రిబ జడేజా ప్రసిద్ధ భారత క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య. వీరితో పాటు ఆప్ గుజరాత్ అధ్యక్షులు గోపాల్ ఇటాలియా కూడా తొలి విడత బరిలోనే ప్రజాతీర్పు కోరుతున్న వారిలో ఉన్నారు.

మోడీ విస్తృత ప్రచారం

తొలి విడత ఎన్నికల ప్రచారంలో బిజెపి తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆ పార్టీ అధ్యక్షులు జెపి నడ్డా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పెద్ద సంఖ్యలో సభలు నిర్వహించి ప్రచారాన్ని హోరెత్తించారు. ధరల పెరుగుదల, మోర్బీ విషాద ఘటన, రాష్ట్రంలో పెరిగిపోతున్న నిరుద్యోగం, మహిళలపై దాడులు, మత విద్వేషాలు, గోద్రా అనంతరం మారణహోమంలో భాగంగా మైనార్టీలపై చెలరేగిన హింసాకాండ, అదే నేపథ్యంలో అత్యాచారాలకు తెగబడిన కరడు గట్టిన నేరస్థులను ఇటీవల విడుదల చేయడం వంటివి బిజెపి పట్ల ప్రజానీకం తీవ్ర వ్యతిరేకత పెల్లుబుకేలా చేశాయి. ప్రజాగ్రహాన్ని దారి మళ్లించేందుకు బిజెపి అగ్ర నేతలు తమ ప్రచారంలో శక్తిమేర ప్రయత్నించారు. ఉమ్మడి పౌర స్మృతి తీసుకొస్తామని, యుపి తరహాలో నిరసనకారుల నుంచి నష్ట పరిహారం రాబట్టే బిల్లు తెస్తామని వంటి మత విభజనకు దారితీసే అంశాలకే కాషాయ నేతలు ప్రాధాన్యత నిచ్చారు.

ఆమాద్మీ పార్టీ తరపున ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రచార బాధ్యతలను భుజాన వేసుకొని బిజెపి వైఫల్యాలను ఎండగట్టారు. నోట్ల మీద లక్ష్మీదేవి ప్రతిమ ముద్రించాలని, గణేష్ బొమ్మలు ముద్రించాలని డిమాండ్ చేయడం ద్వారా ఆయన తాను హిందూత్వ వాదినేననే సంకేతాలను సంఘ్ పరివార్ కు చేరవేశారు. 27 ఏళ్ల బిజెపి పాలనలో గుజరాత్‌లో అన్నిరంగాల్లోనూ అభివృద్ధి పడకేసిందని, అధికారంలోకి వస్తే ప్రతి గ్రామంలోనూ ఢిల్లీ తరహాలో ప్రభుత్వ పాఠశాలలు, వైద్య శాలలు నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

దేశవ్యాప్తంగా జోడో యాత్రతో కాంగ్రెస్‌కు కొత్త జవసత్వాలు నింపాలని ప్రయత్నిస్తున్న రాహుల్ గాంధీ గుజరాత్ ఎన్నికలకు అంతటి ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపించలేదు. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాజస్తాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం ప్రకారం తొలి విడతలో 2,39,76,670 ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరిలో 1,24,33,362 మంది పురుషులు, 1,15,42,811 మంది మహిళలు కాగా 497 మంది థర్డ్ జెండర్ ఓటర్లు . గుజరాత్ లో మొత్తం ఓటర్ల సంఖ్య 4,91,35,400 .

తొలి విడతలో 25,434 పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పట్టణాల్లో 9018, గ్రామీణ ప్రాంతాల్లో 16,416 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. తొలి విడతలో మొత్తం 34,324 బ్యాలెట్ యూనిట్లను 34,324 కంట్రోలు యూనిట్లను, 38,749 ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రయల్ – వివిపిఎటిలు వినియోగించనున్నారు.

వారి త్యాగాలకు గుర్తింపేది?

- స్వాతంత్ర్య పోరాట యోధుల ప్రొఫైల్స్‌తో 'లాస్ట్ హీరోస్' పుస్తకం
- జీవించివున్న వారికి కేంద్రం సరైన గౌరవం, గుర్తింపు ఇవ్వలేదు..
- పుస్తక రచయిత పి.సాయినాథ్

న్యూఢిల్లీ : భారత స్వాతంత్ర్య పోరాట యోధుల త్యాగాలకు సరైన గుర్తింపు లభించలేదని, వారిని సమున్నతంగా గౌరవించటంలో, గుర్తించటంలో మోడీ సర్కార్ చాలా సంకుచితంగా వ్యవహరిస్తోందని ప్రముఖ జర్నలిస్టు, మెగసెసె అవార్డు గ్రహీత పి.సాయినాథ్ అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా 'లాస్ట్ హీరోస్' పేరుతో ఆయన పుస్తకాన్ని విడుదల చేశారు. దాదాపు పదేళ్లకుపైగా దేశవ్యాప్తంగా పర్యటిస్తూ, స్వాతంత్ర్య సమరయోధులను ఆయన ఇంటర్వ్యూ చేస్తూ వస్తున్నారు. వీరి ప్రొఫైల్, పోరాట వివరాల్ని తెలియజేస్తూ 'లాస్ట్ హీరోస్' పేరుతో పుస్తకాన్ని తీసుకొచ్చారు. న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పి.సాయినాథ్ మాట్లాడుతూ.. పోరాట యోధులకు ప్రభుత్వం నుంచి సరైన గుర్తింపు దక్కలేదని, ప్రస్తుతం జీవించి వున్న (లాస్ట్ హీరోస్) ఆనాటి పోరాట యోధులను ఈ తరానికి తెలపాలన్న ప్రయత్నం కూడా పాలకులు చేయలేదని ఆయన తప్పుబట్టారు. రెండు వందల ఏళ్లకుపైగా వలస పాలతనో ధ్వంసమైన భారతదేశం గురించి ఈ తరానికి తెలపాలన్న ధ్యాస లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిన మల్లు స్వరాజ్యం, 1943–46లో మధ్యకాలంలో మహారాష్ట్రలో ఎత్తుకెళ్లిన ఆయుధాలతో బ్రిటీష్ కార్యాలయాలపై దాడులు చేసిన హోసబాయి పాటిల్ ప్రొఫైల్‌ను 'లాస్ట్ హీరోస్'లో సాయినాథ్ పొందుపర్చారు. లాఠీలతో సాయుధ బ్రిటీష్ అధికారులపై దాడి చేసిన దేమత దేయ్ సబర్, ఆమె సహచరులు, సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీలో సైనికులకు వంటవాడుగా పనిచేసిన లక్ష్మీ పాండా మొదలైనవారి గురించి ఈ పుస్తకంలో రాశారు.

సావార్కర్‌కు మిగతా వారికి తేడా అదే..

నేటి హిందూత్వ వాదుల ఐకాన్ అయిన వి.డి.సావార్కర్ గురించి సాయినాథ్ చెబుతూ.. "దయ చూపి విడుదల చేయాలని వి.డి.సావార్కర్ సహా అనేకమంది బ్రిటిషర్లకు దరఖాస్తు చేసుకున్నారు. క్షమాభిక్షతో విడులయ్యాక.. వి.డి.సావార్కర్ బ్రిటిషర్లతో చేతులు కలిపాడు. మిగతావారు మాత్రం స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారు. అదీ తేడా..!" అని వివరించారు. స్వతంత్ర పోరాటంలో పాల్గొని జీవించి ఉన్న ఎంతోమంది మహిళలు, పురుషులు దేశవ్యాప్తంగా ఉన్నారని, వారిని కేంద్రం గుర్తించిన తీరు, వర్గీకరించిన తీరు దారుణమని, వారి త్యాగాలకు అధికారిక గుర్తింపు లభించలేదని సాయినాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం లభించినప్పటికీ, ఆ పోరాటం ఇంకా పూర్తికాలేదని తన ఇంటర్వ్యూలో అనేకమంది మహిళలు, పురుషులు చెప్పారని, 16మంది స్వాతంత్ర్య పోరాటయోధుల్లో ఆరుగురు మాత్రమే ఇప్పటికీ సజీవంగా ఉన్నారని చెప్పారు.

ఒకే వేదికపై అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ !

జైపూర్ : రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ మంగళవారం ఒక వేదికపై కనిపించడం సంచలనం సృష్టించింది. రాజస్థాన్‌లో భారత్ జోడో యాత్ర ఏర్పాట్లుపై మంగళవారం జైపూర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సమావేశం అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ కలిసి కనిపించారు. గెహ్లాట్, సచిన్ పైలట్ ఇరువురూ కాంగ్రెస్ పార్టీకి ఆస్తులని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించిన ఒక రోజు తరువాత ఇద్దరు నేతలూ ఒకే వేదికపై కనిపించడం విశేషం. గతవారం ఒక ఇంటర్వ్యూలో పైలట్‌ను 'ద్రోహి' అని గెహ్లాట్ విమర్శించారు. దీనికి పైలట్ కూడా తీవ్రంగా స్పందించిన సంగతి తెలిసిందే.

మహిళా రిజర్వేషన్లపై సాగదీయొద్దు

- మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

చట్ట సభల్లో మహిళలకు సంబంధించిన రిజర్వేషన్ల అంశాన్ని సాగదీయొద్దని, త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అన్నారు. మంగళవారం నాడిక్కడ ఆయన అధికారిక నివాసంలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిలో మాట్లాడారు. దేశంలోని రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, జీవన స్థితిగతుల్లో మార్పులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. విద్య, మహిళ, రాజకీయ, భాష, సాంస్కృతిక, పర్యావరణం వంటి పది అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల రాజకీయ నాయకులు వాడే పదజాలాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గతంలోనే రాజకీయాలు బాగుండేవని, ఇప్పుడు అంతగా బాగోలేవని, సైద్ధాంతికంగానే రాజకీయాలు ఉండేవని పేర్కొన్నారు. ఇప్పుడేమో ఎప్పుడు ఎవరు ఏ పార్టీలో ఉన్నారో గోడల మీద రాసుకోవాల్సి వస్తోందని అన్నారు. అప్పుడు రాజకీయ పార్టీలు వ్యక్తిగత దూషణలకు దూరంగా ఉండేవని, ఇప్పుడు అన్ని పార్టీల్లో వ్యక్తిగత దూషణలు పెరిగిపోయాయని తెలిపారు. మాతృ భాషలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని, లేకపోతే కొన్ని రోజులకు భాషలు అంతరించిపోయే ప్రమాదం ఉందని అన్నారు. పార్లమెంట్, రాష్ట్ర శాసన సభల్లో 33 శాతం మహిళ రిజర్వేషన్లపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజా ప్రతినిధుల క్రిమినల్ కేసులపై ప్రత్యేక ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేసి, నిర్దిష్ట కాలపరిమితిలో వాటి విచారణను ముగించాలని అభిప్రాయ పడ్డారు.

అసాంజె ప్రాసిక్యూషన్ విరమించండి

అమెరికా ప్రభుత్వానికి ఐదు వార్తాపత్రికల లేఖ

లండన్ : వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజ్‌ను ప్రాసిక్యూట్ చేయాలన్న ప్రయత్నాన్ని విరమించుకోవాలని పశ్చిమ దేశాలకు చెందిన ఐదు ప్రముఖ వార్తాపత్రికలు సోమవారం అమెరికాకు సంయుక్తంగా విజ్ఞప్తి చేశాయి. ప్రస్తుతం అసాంజ్ బ్రిటన్‌లో కస్టడీలో వున్నారు. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌ల్లో యుద్ధాలకు సంబంధించి అమెరికా మిలటరీ రహస్యాలను వెల్లడించినందుకు అసాంజె విచారణను ఎదుర్కొనాల్సి వుందని, అందుకే తమకు అప్పగించాలని అమెరికా కోరుతోంది. ఆ అభ్యర్థన ప్రస్తుతం పెండింగ్‌లో వుంది. "ప్రచురణ అనేది నేరం కాదు.' అని ది గార్డియన్, లే మోండె, ది న్యూయార్క్ టైమ్స్, ఎల్ పయస్, డెర్ స్పీగల్ వార్తా పత్రికల సంపాదకులు, ప్రచురణకర్తలు తమ వాదనలు వినిపించారు. ఈ మేరకు వారు అమెరికా ప్రభుత్వానికి ఒక లేఖ రాశారు. వికీలీక్స్ సంపాదించిన రెండున్నర లక్షల కేబుల్స్‌లోని ముఖ్యాంశాలను విడుదల చేసి 12ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా వారీ లేఖ రాశారు. రహస్య పత్రాలను సంపాదించి, ప్రచురించినందుకు అసాంజెను ప్రాసిక్యూట్ చేయడం కోసం ఇన్నేళ్ళుగా జరుగుతున్న ప్రయత్నాల పట్ల తాము తీవ్ర ఆందోళన చేస్తున్నట్లు ఆ లేఖ పేర్కొంది. అసాంజెను అభిశంసించడమనేది చాలా ప్రమాదకరమైన సాంప్రదాయాన్ని సృష్టిస్తుంది. పైగా అమెరికా రాజ్యాంగ మొదటి సవరణను దెబ్బతీస్తుంది, పత్రికా స్వేచ్ఛకు ముప్పుగా మారుతుందని ఆ లేఖ పేర్కొంది.

భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి కట్టుబడ్డాం : రిషి సునాక్

లండన్ : ఇండో–పసిఫిక్ ప్రాంతంలో సంబంధాలను పెంపొందించుకోవడంలో భాగంగా భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాని (ఎఫ్‌టిఎ)కి బ్రిటన్ కట్టుబడి వుందని ఆ దేశ ప్రధాని రిషి సునాక్ పునరుద్ఘాటించారు. సోమవారం లండన్ మేయర్ ఇచ్చిన విందు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా స్వేచ్ఛ, పారదర్శకత విలువలను పెంపొందించడానికి తాము కట్టుబడి వున్నామని చెప్పారు.

సోమాలియా హోటల్ దిగ్బంధంలో 8మంది పౌరుల మృతి

మొగదిషు : సోమాలియా రాజధాని మొగదిషులో ఉగ్రవాదులు హోటల్‌ను ఆధీనంలోకి తీసుకోగా, భద్రతా అధికారులు విజయవంతంగా పరిష్కరించారు. ఈ క్రమంలో 8మంది పౌరులు మరణించారని జాతీయ పోలీసు ప్రతినిధి తెలిపారు. ఆదివారం రాత్రి 8గంటల సమయంలో అల్‌ఖైదాకి చెందిన కొందరు తీవ్రవాదులు విల్లా రోజ్ హోటల్‌ను ముట్టడించి దాడులు ప్రారంభించారు. దాడులు ప్రారంభమైన దాదాపు 21 గంటల తర్వాత విల్లా రోజ్‌లో దాడులను అణచివేశామని పోలీసు ప్రతినిధి సాదిక్ దూదిషె తెలిపారు. హోటల్‌లో వున్న మరో 60మందిని కాపాడగలిగామని భద్రతా బలగాలు తెలిపాయి. భద్రతా దళాలకు చెందిన సభ్యుడు ఒకరు మరణించారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 382 of 2020

BETWEEN:
Andhra Bank, Patnam Bazar Branch, Guntur - 522003 ... Applicant Bank
AND :
M/s. Venkateswara Cotton Traders, Rep by its Prop Sri K. Brahmaiah, S/o. Garatiya, D.No. 21-37-30/1, Back side of Srinivasa Weigh Bridge, Etukuru Road, Guntur - 522003.

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
Defendant -1 : M/s Venkateswara Cotton Traders, Rep by its Prop. Sri K.Brahmaiah, S/o. Garatiya, D.No. 21-37-30/1, Back side of Srinivasa Weigh Bridge, Etukuru Road, Guntur - 522003
Defendant -2 : Sri K. Brahmaiah, S/o. Garatiya, D.No. 24-37-30/1, Back side of Srinivasa Weigh Bridge, Etukuru Road, Guntur - 522003
Defendant -3 : Sri Regula Venkateswarlu, S/o. Regula Venkaiah, D.No. 20-18-252, 7th Lane, Etukuru Road, Guntur - 522003
Defendant -5 : Sri Parimi Brahmaiah, S/o. Mala Kondaiah, Brundavan Enclave, Lavender North Plot - 104, D.No. 19-8-30, Etukuru Road, Guntur - 522003. **.... Defendants**

1) Whereas the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 to 4) for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m, or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 15-12-2022** to answer the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence.

Given under my hand and seal of the Tribunal on this the 11th day of November 2022 at Visakhapatnam.

Signature of the Officer Authorised
Debts Recovery Tribunal
Visakhapatnam

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
లోటస్ ల్యాండ్ మార్క్ బ్రాంచి : లోటస్ ల్యాండ్ మార్క్, రాఘవేంద్ర థియేటర్ దగ్గర, రామలింగేశ్వరరావుపేట, విజయవాడ - 520003.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లోటస్ ల్యాండ్‌మార్క్ బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : శ్రీమతి లక్ష్మీ మాలతి మునుకుట్ల మరియు శ్రీ సాయి ప్రకాష్ మునుకుట్ల** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 31,63,685.41 పై (అక్షరాలా ముప్పై ఒక్క లక్ష అరవై మూడు వేల ఆరు వందల ఎనభై ఐదు రూపాయల నలభై ఒక్క పైసా మాత్రమే)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటిసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 24-05-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 29-11-2022** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లోటస్ ల్యాండ్ మార్క్ బ్రాంచి వారికి ది. 16-07-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 31,63,685.41 పై (అక్షరాలా ముప్పై ఒక్క లక్ష అరవై మూడు వేల ఆరు వందల ఎనభై ఐదు రూపాయల నలభై ఒక్క పైసా మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం. 1 : కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, కంసాలి పేట అలియాస్ రాజరాజేశ్వరి పేట, ఆర్.ఎస్.నెం. 74/2 వద్ద అవిభక్త మరియు పేర్కొనబడని జాయింట్ హక్కుల షేర్ 39.9 చ॥గ॥లు లేదా 33.36 చ॥మీ॥ల విస్తీర్ణంలోని నివాస స్థలముతో కలిపి మొత్తం 2394 చ॥గ॥లు లేదా 2001.69 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి అన్ని హక్కులు. **హద్దులు : తూర్పు :** మెరకపూడి వెంకటరత్నం మరియు ఇద్దరు ఇతరులకు చెందిన ఆస్తి, **దక్షిణం :** డొంక, **పడమర :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** షేక్ బాషా మరియు ఇతరులకు చెందిన ఆస్తి

ఐటమ్ నెం. 2 : పైన పేర్కొన్న ఐటమ్ నెం. 1కి చెందిన ఆస్తి నందు 610 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా మరియు 150 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 20 చ॥అ॥ల పార్కింగ్ ఏరియాలో నిర్మించిన పద్మావతి ఎన్‌క్లేవ్ నందు 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 210 కి చెందిన అన్ని హక్కులు మరియు ఫిక్చర్స్ యొక్క అన్ని హక్కులతో జోడించబడ్డాయి. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** లిఫ్ట్, శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. 209

తేది : 28-11-2022
స్థలం : విజయవాడ

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అయోధ్యనగర్ బ్రాంచి (64070) హెచ్.నెం. 18-1-34, ప్రభాస్ కాలేజి బిల్డింగ్, కేదారేశ్వరిపేట, విజయవాడ, ఎపి.- 520001

ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆంఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** ఆధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, భౌతికంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్మటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన **బకాయి మొత్తము ది. 30-04-2017 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 16,06,327.85 /- (అక్షరాలా పదహారు లక్షల ఆరు వేల మూడు వందల ఇరవై ఏడు రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే)** మరియు 01-05-2017 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అయోధ్యనగర్ (64070) బ్రాంచి వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 21-12-2022న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది : ఈ వేలం ప్రారంభానికి ముందు వరకు

ఋణగ్రహీత వివరములు : 1) మెస్సర్స్ **శ్రీ కనక దుర్గ ట్రేడర్స్, ప్రొ॥ శ్రీమతి తాటికొండ రాణి,** భర్త : నాగేశ్వరరావు, డి.నెం. 31-23-29ఎ, మాచవరం డౌన్, ఏలూరు రోడ్డు, విజయవాడ. **హామీదారు : శ్రీ మన్నేపల్లి వెంకట కృష్ణా రావు,** తండ్రి : శ్రీ సూర్యనారాయణ, డి.నెం. 5-197, పోరంకి, విజయవాడ.

స్థిరాస్తి వివరములు

శ్రీ మన్నేపల్లి వెంకట కృష్ణారావు, తండ్రి : సూర్యనారాయణ గారి పేరిట విజయవాడ, పెనమలూరు మండలం, రొయ్యూరు గ్రామం, ఎల్.పి. నెం. 74/2012/ఆర్, ఆర్.ఎస్.నెం. 107/3, ప్లాట్ నెం. 15 నందు 166.66 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 28, **దక్షిణం :** రోడ్డు, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం. 15కి చెందిన ఆస్తి ఉత్తరం వైపు కొంత. **సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం. 4725/2012, తేది : 13-07-2012**

రిజర్వుధర (రూ.) : 3,75,000/- ధరావత్తు ధర (రూ.) : రూ. 37,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in** మరియు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. **అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్ శ్రీ మయాంక్ త్రివేది** గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేది నందు **అధీకృత అధికారి మొబైల్ నెం. 9033450920 (M), 0866-2532966 (Off), Mail ID:ubin0564079@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 28-11-2022
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 649 of 2020

BETWEEN:
Union Bank of India, Brindavan Gardens Branch, Guntur - 522007 ... Applicant Bank
AND :
M/s. Sri Varalakshmi Cotton Traders, Rep by its Prop Sri Uppu Satyanarayana, S/o. Lakshmaiah, House No. 02-12-102 Stambalagaruvu, Rajyalakshmi Nagar, Guntur - 522006

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
Defendant -1 : M/s Sri Varalakshmi Cotton Traders, Rep by its Prop Sri Uppu Satyanarayana, S/o. Lakshmaiah, House No. 02-12-102 Stambalagaruvu, Rajyalakshmi Nagar, Guntur - 522006
Defendant -2 : Sri Uppu Satyanarayana, S/o. Lakshmaiah, Flat No. 202, Panchavathy Apartments, Sangadigunta, Guntur - 522003
Defendant -3 : Sri Uppu Mahesh, S/o. Uppu Sankara Rao, Flat No. 14, Rammurthy Apartments, 7th Line, Brindavan Gardens, Guntur - 522006
.... Defendants

1) Whereas the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 to 4) for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m, or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 06-12-2022** to answer the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence.

Given under my hand and seal of the Tribunal on this the 15th day of November 2022 at Visakhapatnam.

Signature of the Officer Authorised
Debts Recovery Tribunal
Visakhapatnam

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
తాడిగడప బ్రాంచి (11931) : తాడిగడప, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా - 521137

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిగడప బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : శ్రీమతి తల్లపనేని హిమలత,** భర్త : జయంత్ బోడేపూడి, ఫ్లాట్ నెం. బి2, నిర్మల అపార్ట్‌మెంట్స్, ఆంజనేయ గుడి దగ్గర, 1వ క్రాస్ రోడ్డు, కరెన్సీనగర్, రామవరప్పాడు, విజయవాడ, కృష్ణా జిల్లా. & **శ్రీ జయంత్ బోడేపూడి,** తండ్రి : బి. వెంకటరావు, ఫ్లాట్ నెం. బి2, నిర్మాల అపార్ట్‌మెంట్స్, 1వ క్రాస్ రోడ్డు, కరెన్సీనగర్, విజయవాడ, ఎపి వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 52,64,299.10 పై (అక్షరాలా యాభై రెండు లక్షల అరవై నాలుగు వేల రెండు వందల తొంభై తొమ్మిది రూపాయల పది పైసలు మాత్రమే)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటిసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 16-08-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. ఆ నోటీసు తిరిగివచ్చినది కావున ది. 25-08-2022న రెండు వార్తా పత్రికలు (ప్రజాశక్తి & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్) యందు ప్రచురించబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 25-11-2022** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 52,64,299.10 పై (అక్షరాలా యాభై రెండు లక్షల అరవై నాలుగు వేల రెండు వందల తొంభై తొమ్మిది రూపాయల పది పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (డిమాండ్ నోటీసు జారిచేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, విజయవాడ, పెనమలూరు మండలం, పోరంకి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, దగ్గర డి.నెం. 3-104, ఆర్.ఎస్.నెం. 409 వద్ద మొత్తం భూమిలోని 49 చ॥గ॥ల విస్తీర్ణంలో గల అవిభక్త వాటాతో కలిపి 908 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, 227 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 140 చ॥అ॥ పార్కింగ్ ఏరియాతో గణేశ రెసిడెన్సీ నందు స్టిల్ట్ ఫ్లోర్ లోని 4వ అంతస్తులో ఫ్లాట్ నెం. 501. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము.

తేది : 25-11-2022
స్థలం : విజయవాడ

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
లోటస్ ల్యాండ్ మార్క్ బ్రాంచి : లోటస్ ల్యాండ్ మార్క్, రాఘవేంద్ర థియేటర్ దగ్గర, రామలింగేశ్వరరావుపేట, విజయవాడ - 520003.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లోటస్ ల్యాండ్‌మార్క్ బ్రాంచి** ఆధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, భౌతికంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్మటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తమును** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లోటస్ ల్యాండ్‌మార్క్ బ్రాంచి వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 21-12-2022న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది : ఈ-వేలం ప్రారంభానికి ముందు**

1) ఋణగ్రహీతలు : 1) శ్రీ బొడ్డు లోకేష్ (అప్లికెంట్), తండ్రి : బి. రామ కోటయ్య, దగ్గరి డి.నెం. 19-7-10, గ్రౌండ్ ఫ్లోర్, పద్మావతి ఎన్‌క్లేవ్, కంసాలిపేట, రాజరాజేశ్వరిపేట, విజయవాడ, కృష్ణా జిల్లా. **2) శ్రీమతి బి. మెహబూబి,** భర్త : బొడ్డు లోకేష్, డి.నెం. 19-7-10, గ్రౌండ్ ఫ్లోర్, పద్మావతి ఎన్‌క్లేవ్, కంసాలిపేట, రాజరాజేశ్వరిపేట, విజయవాడ, కృష్ణా జిల్లా.
బకాయి మొత్తం : ది. 07-04-2021 నాటికి రూ. 24,55,371.93 (అక్షరాలా ఇరవై నాలుగు లక్షల యాభై ఐదు వేల మూడు వందల డెబ్బై ఒక్క రూపాయి తొంభై మూడు పైసలు మాత్రమే) ది. 07-04-2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఎ) విజయవాడ, రాజరాజేశ్వరి పేట, కంసాలి పేట, దగ్గరి డోర్ నెం. 19-7-10, ఆర్.ఎస్.నెం. 74/2 నందు 610 చ॥అ॥ల విస్తీర్ణంలో నిర్మించిన పద్మావతి ఎన్‌క్లేవ్ నందు గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. 106కి **హద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం. 105, **తూర్పు :** కామన్ కారిడార్, **పడమర :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము
బి) ఆర్.ఎస్.నెం. 74/2లోని మొత్తం 2394 చ॥గ॥లలో ఉన్న నివాస అపార్ట్‌మెంట్ "పద్మావతి ఎన్‌క్లేవ్" లోని పేర్కొనబడని లేదా విభజించబడని వాటా 32 చ॥గ॥లకు చెందిన మొత్తం హక్కులు మరియు సౌలభ్యాలతో సహా **హద్దులు : తూర్పు :** మొదటి పార్టీ, 2,3,4, మిగిలిన భూమి, **దక్షిణం :** డొంక, **పడమర :** 30 అ॥ వెడల్పుగల రోడ్డు, **ఉత్తరం :** ఎస్.కె. బాషా & ఇతరుల ఆస్తి

రిజర్వు ధర : రూ. 27,91,000/- ధరావత్తు : రూ. 2,79,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

2) ఋణగ్రహీతలు : 1) శ్రీమతి లక్ష్మీ శిరీష తూనుగుంట్ల, 1-4/1-14, సంజీవగాంధీ వీధి, గుప్త సెంటర్ డౌన్, విధ్యాధరపురం, విజయవాడ-520012, కృష్ణా. **2) శ్రీ సురేష్ బాబు తూనుగుంట్ల,** 1-4/1-14, సంజీవగాంధీ వీధి, గుప్త సెంటర్ డౌన్, విధ్యాధరపురం, విజయవాడ-520012, కృష్ణా.
బకాయి మొత్తం : ది. 08-12-2021 నాటికి రూ. 37,54,520.40 (అక్షరాలా ముప్పై ఏడు లక్షల యాభై నాలుగు వేల ఐదు వందల ఇరవై రూపాయల నలభై పైసలు మాత్రమే) ది. 08-12-2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఐటమ్ నెం. 1 : సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం. 2999/2015 తేది : 20-06-2015 : కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, గొల్లపూడి, ఆర్.ఎస్.నెం. 103, ప్లాట్ నెం. 31, 32, 33 మరియు 34 నందు మొత్తం 909 చ॥గ॥ల విస్తీర్ణంలోని పేర్కొనబడనివాటా 22.725 చ॥గ॥లలోని స్థలమునకు **హద్దులు : తూర్పు :** వంగా వీరారెడ్డి గారికి చెందిన ఆస్తి, **దక్షిణం :** బొడ్డపాటి వెంకట మామిళ్ళశాస్త్రి గారికి చెందిన ఫ్లాట్ నెం. 30, **పడమర :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. 35
ఐటమ్ నెం. 2 : ఐటమ్ నెం. 1లో పేర్కొనబడిన స్థలమునందు ఫ్లింత్ ఏరియా 693 చ॥అ॥, కామన్ ఏరియా 50 చ॥అ॥ మరియు టూ వీలర్ పార్కింగ్ ఏరియా 20 చ॥అ॥ విస్తీర్ణంలోని ఉన్న శివ ఎన్‌క్లేవ్ లోని మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-4 కి **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** కామన్ కారిడార్, **పడమర :** ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-3, **ఉత్తరం :** శూన్యాకాశము

రిజర్వు ధర : రూ. 20,02,000/- ధరావత్తు : రూ. 2,00,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

3) ఋణగ్రహీతలు : 1) శ్రీ మూర్తుజా నూర్ (అప్లికెంట్), తండ్రి : షేక్ మీరావలి, ఫ్లాట్ నెం. 403, 3వ అంతస్తు, సాయి వర్షిష్ఠా రెసిడెన్సీ, దగ్గరి డి.నెం. 4-48, పద్మావతి నగర్, కంకిపాడు, కృష్ణా జిల్లా. **2) శ్రీమతి పి.వి.ఎస్. లక్ష్మి ప్రియ,** భర్త : శ్రీ మూర్తుజా నూర్, ఫ్లాట్ నెం. 403, 3వ అంతస్తు, సాయి వర్షిత్ రెసిడెన్సీ, దగ్గరి డి.నెం. 4-48, పద్మావతి నగర్, కంకిపాడు, కృష్ణా జిల్లా.
బకాయి మొత్తం : ది. 07-04-2021 నాటికి రూ. 20,72,465/- (అక్షరాలా ఇరవై లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) ది. 07-04-2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఎ) కృష్ణా జిల్లా, కంకిపాడు, పద్మావతి నగర్ నందు 682 చ॥అ॥ ల విస్తీర్ణంలో సాయి వర్షిత్ రెసిడెన్సీ నందు 3వ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. 403 కి **హద్దులు : ఉత్తరం :** శూన్యాకాశము, **తూర్పు :** కామన్ కారిడార్, **పడమర :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము మరియు లిఫ్ట్
బి) కృష్ణా జిల్లా, కంకిపాడు, పద్మావతి నగర్ నందు ఆర్.ఎస్.నెం. 177/3, 4పి, 177/4, 2బి లోని ప్లాట్ నెం. 2 (పార్టు) (తూర్పువైపున), ఐ.పి. నెం. 9/2007, ఆర్.సి.నెం. సి8-1671/2006 నందు మొత్తం 1200 చ॥గ॥లలో ఉన్న నివాస అపార్ట్‌మెంట్ లోని పేర్కొనబడని లేదా విభజించబడని వాటా 44 చ॥గ॥లకు **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 3,4,5, **దక్షిణం :** ఆర్.ఎస్.నెం. 178, **పడమర :** ఇతరులకి చెందిన ఆస్తి, **ఉత్తరం :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు.

రిజర్వు ధర : రూ. 25,00,000/- ధరావత్తు : రూ. 2,50,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in** మరియు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. **అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్ శ్రీ మనిష్ గుప్త** గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేది నందు **మొబైల్ ఫోన్ నెం. 7091377091** లేదా **బ్రాంచి మేనేజర్ శ్రీ నయన్ కుమార్, నెం. 9771298588,** బ్రాంచి **Mail ID: ubin0822205@unionbankofindia.bank** వద్ద సంప్రదించవచ్చు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 28-11-2022
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మీ కోసం

జ్యూస్ జార్లు, గాజు పాత్రలను శుభ్రం చేసేటప్పుడు కొద్దిగా నీరు కలిపిన ఉప్పుతో రుద్ది కడిగితే గీతలు పడవు.

జీవన సౌరభం

మనం గొప్పవాళ్లం అయిన తర్వాత చప్పట్లు కొట్టేవారి కంటే.. మన దగ్గర ఏమీ లేనప్పుడు వెన్ను తట్టేవాళ్లే నిజమైన స్నేహితులు.

గురజాడ



విశాఖపట్నం జిల్లా
రాయవరం గ్రామాన
నవయుగ వైతాళికుడు
గురజాడ ఉదయించె

చిన్ననాటి నుండియే
సంస్కరణ భావాలు
మెండుగా కలిగియున్న
యుగకర్త గురజాడ

తొలి తెలుగు కథానిక
'దిద్దుబాటు' రచించెను
సంఘ సంస్కరణకు
శ్రీకారము చుట్టెను

'కన్యాశుల్కము' అనే
గొప్ప నాటకము రాసెను
సంఘ దురాచారాలను
ధీటుగా దునుమాడెను

దేశమంటే మనుషులనీ
ఎలుగెత్తి చాటెను

మతమలన్ని మాసిపోయి
జ్ఞానమే నిలుచుననెను

మహిళా మూర్తులలో
చైతన్యము నింపెను
ఆధునిక మహిళకు
కొత్త అర్థం చెప్పెను

బాల్యవివాహాలను
గట్టిగా ఎదిరించెను
కన్యాశుల్కం దురాచారాన్ని
తొలగించగ పోరాడెను

తెలుగు సాహిత్యంలో
ప్రజలభాష వాడెను
మాతృభాష తెలుగునకు
కొత్త సొబగులద్దెను

అభ్యుదయ భావాలకు
కొత్త బాట వేసెను
తన రచనలు ద్వారా
సమాజ మార్పు కోరెను

అతనే మన భావిజాడ
అతనే మన వెలుగు జాడ
అతనే మన అడుగుజాడ
అతనే మన గురజాడ

- రావిపల్లి వాసుదేవరావు
94417 13136

దారి చూపండి



చిన్నారులూ, బయటకు వచ్చిన జంతువు తిరిగి అడవిలోకి వెళ్లాలి. మరి దారి చూసి సాయం చేయరూ!

నేను గీసిన బొమ్మ

- పి. వెన్నెల,
6వ తరగతి,
సెయింట్ థెరిస్సా స్కూలు,
ఏలూరు, పశ్చిమ గోదావరి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఈ ఆటగాళ్ల వెనక అలుపెరగని ఓ ఆకలి ప్రయాణం

ఆకలి, సంక్షోభం, యుద్ధం వల్ల ఈ ప్రపంచంలో ఎక్కడో ఒకచోట చస్తామో.. బతుకుతామో అర్థం కాని ఎన్నో కోట్ల బతుకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వేల కిలోమీటర్లు నడిచిపోతుంటారు. బిడ్డలనైనా రక్షించుకుందామనుకునే తల్లిదండ్రుల ఆరాటం.. బతుకులు బాగు చేసుకుందామనుకుని ప్రమాదపుటంచుల ప్రయాణాలు చేయడం మనం ఎన్నో చూశాం. అలా పశ్చిమ ఆఫ్రికా ప్రాంతం ఘనా దేశం నుంచి స్పెయిన్‌కు సహారా ఎడారి గుండా ప్రయాణించింది ఓ వలస బృందం. మానవ అక్రమ రవాణా బృందం చేతిలో దగా పడడం, దాహం తీర్చుకునేందుకు మూత్రం తాగడం, రొట్టెల కోసం ఒకళ్లనొకరు కొట్టుకుని చావడం.. దుర్గంధం వ్యాపించే కుళ్లి కృశించిన మానవ, జంతు కళేబరాల మధ్య సాగింది వారి పయనం. ఇప్పుడెందుకు ఆ వలస బృందం గురించి చెప్పుకోవాల్సి వచ్చిందంటే.. ప్రస్తుతం ప్రపంచ అభిమానులను ఉర్రూతలూగిస్తున్న ఫిఫా ఫుట్‌బాల్ పోటీల్లో ఘనా, స్పెయిన్ దేశాలకు ప్రాతినిధ్యం వహించిన ఫుట్ బాల్ బృందంలో పాల్గొన్న ఇద్దరు యువకుల మూలాలు ఆ బృందంలోనే ఉన్నాయి. వారిద్దరూ అన్నదమ్ములే.. రెండు వేర్వేరు దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

'మనం ఉంటున్న ఈ దేశం మనది కాదు. ఇక్కడికి 5 వేల కిలోమీటర్ల దూరంలో మన సొంత దేశముంది అని ఆ తండ్రి (ఫెలిక్స్) పసివాడైన కొడుకుకు చెప్పినప్పుడు 'ఎలా వచ్చావ్ నాన్న' అని కొడుకు ప్రశ్నించాడు. 'విమానంలో ఎగిరి వచ్చాను కన్నా' అని ఫెలిక్స్ సమాధానం చెప్పాడు. 'కాని నా తల్లిదండ్రులు ఎన్నో విషమ పరిస్థితులను దాటుకుని ఇక్కడికి వచ్చారని తెలుసుకున్నప్పుడు నా రోమాలు నిక్కబొడుచుకున్నాయి. వారి ప్రయాణం చాలా విషాదభరితం, భయానకం' అని చెబుతున్నాడు చిన్న కొడుకైన నికో విలియమ్స్.

ప్రేమించి పెళ్లి చేసుకున్న మరియా, ఫెలిక్స్ దంపతులు బతుకుదెరువు కోసం ఘనా నుంచి యూరప్ వెళ్లాలనుకున్నారు. మొట్టమొదట లండన్ చేరుకోవాలనుకున్నారు. ఇంతలో స్నేహితుడొకరు చాలా తక్కువ ఖర్చుతో ఎడారి గుండా స్పెయిన్ వెళ్లొచ్చని, అది చాలా సురక్షిత ప్రయాణమని చెప్పడంతో అందుకు సిద్ధమయ్యారు. అయితే ఎంతోమంది వలె ఈ కొత్త జంట కూడా మానవ అక్రమ రవాణాదారుల వలలో చిక్కుకుంది. కొంత దూరం వాహనంలో తీసుకెళ్లిన ట్రాఫికర్ల బృందం వలసదారులను ఎడారి మధ్యలో వదిలేసింది. చేతిలో ఉన్న కాసిన్ని డబ్బులు దోచుకుని 'మీ ప్రయాణం ఇక్కడితో ముగిసింది. ఇక్కడే చావండి' అంటూ వదిలేసింది. దిక్కుతోచని ఆ పరిస్థితిలో వలసదారుల బృందం కాలినడకనే ఎడారి గుండా ప్రయాణించడం మొదలుపెట్టింది.



ఆ ఎడారిలో నడిచీ నడిచీ ఫెలిక్స్ పాదాలు స్పర్శ కూడా కోల్పోయాయి. 40 మంది బృందంతో బయలుదేరిన వారంతా ఆహారం నీరు లేకుండా ప్రయాణించిన రోజులే ఎక్కువ. మూత్రం తాగి దాహం తీర్చుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఎక్కడ చూసినా దోపిడీలు, దొంగతనాలు, ఆకలి కేకలు, మృత్యుఘంటికలు ఎదురయ్యేవి. ఆకలికి అలమటిస్తూ ఆ బృందంలో ఒక్కొక్కరిగా నేలకొరిగిపోవడం మరియా దంపతులు కళ్లారా చూశారు. మరణించిన తోటివారిని అక్కడే ఖననం చేసేవారు. ఇవన్నీ చూసి 'ఘనా ఎందుకు విడిచిపెట్టామా? అని బాధపడేవాళ్లమ'ని మరియా చెప్పిన విషయాన్ని నికో గుర్తుచేసుకున్నాడు. ఇలా ఎన్నో కష్టనష్టాలు పడుతూ స్పెయిన్ సరిహద్దుల్లోకి వెళ్లిన ఆ బృందం మనీలా, మొరాకో సరిహద్దు ఇనుప కంచెను దాటుతున్నప్పుడు వారందరినీ పోలీసులు అరెస్టు చేశారు.

ఆపద్బాంధవుడు ఆ న్యాయవాది ..

మనీలాలో అరెస్టయిన అక్రమ వలసదారుల కేసు కోర్టుకు వచ్చింది. అక్కడ ఇదివరకెప్పుడూ చూడని వ్యక్తి న్యాయవాది రూపంలో వారికి తారసపడ్డాడు. అతను ఇచ్చిన సలహా మేరకు తాము లైబిరియా అంతర్యుద్ధ బాధితులమని న్యాయమూర్తి ముందు చెప్పమన్నాడు. దీంతో శరణార్థులమని ముద్ర పడ్డ ఆ బృందం స్పెయిన్‌లోకి అడుగుపెట్టింది. అలా మరియా తమ జీవితంలోకి రాబోతున్న మొదటిబిడ్డ ఇనాక్‌ను కడుపులో మోస్తూ స్పెయిన్‌లోకి అడుగుపెట్టింది.

ఓ మిషనరీ ఆదరణలో మరియా, ఫెలిక్స్ దంపతులు తమ కొత్త జీవితాన్ని ప్రారంభించారు. బిడ్డల పెంపకం, చదువు, రెండు పూటల తిండి కోసం వారు ఎన్నో తంటాలు పడ్డారు. బాల్యం నుంచీ ఆటలపై ఉన్న శ్రద్ధ ఆ బిడ్డలను ప్రపంచ ఆటగాళ్లుగా నిలిపింది. అలా నికో విలియమ్స్, ఇనాక్ విలియమ్స్ ప్రపంచ ఆటగాళ్లుగా ప్రఖ్యాతి చెందారు కాబట్టి వారి తల్లిదండ్రుల కన్నీటి గాథ ఈ ప్రపంచానికి తెలిసింది. బిడ్డల ఎదుగుదల ఆ తల్లిదండ్రుల జీవిత ప్రయాణాన్ని మన కళ్లముందుంచింది.

మరి వీరితో పాటు ప్రయాణించిన తక్కిన వారి జీవితాలెలా ఉన్నాయి? అసలు బతికున్నారో లేదో సమాచారం ఉందా? దగాకారుల చేతిలో, వ్యభిచార కూపంలో ఇరుక్కున్న వాళ్లెంతమంది? బిడ్డలను, తోబుట్టువులను పోగొట్టుకున్న వారెంతమంది? భార్య ముందు భర్తను, భర్త ముందు భార్యను అతి కిరాతకంగా హింసించే బృందాలకు చిక్కిందెంతమంది? ఇటువంటి ఎన్నో అంతులేని ప్రశ్నలు మన మెదళ్లను తొలిచేస్తుంటాయి. అందుకే ఫెలిక్స్, మరియా విషాద ప్రయాణం.. వారిది మాత్రమే కాదు.. ఎన్నో వలస బతుకుల కన్నీటి వ్యథ.. బతికున్న వాళ్లు.. చనిపోయినవాళ్ల కన్నీటి గుర్తులు..!

'హరోం హర ' కొత్త పోస్టర్

ప్రస్తుతం సుధీర్ బాబు నటిస్తున్న నాలుగు సినిమాల్లో ఒకటి 'హరోం హర'. సెహరీ ఫేం జ్ఞానసాగర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. తాజాగా చిత్రబృందం సుబ్రహ్మణ్య షష్ఠి శుభాకాంక్షలు తెలుపుతు స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. 1989 నేపథ్యంలో చిత్తూరులోని కుప్పం అనే గ్రామంలో సినిమా కథ మొత్తం సాగుతుంది. ఈ పీరియాడిక్ చిత్రాన్ని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరా సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జీ.నాయుడు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు.

'యశోద'లో ఇక ఆ పదం ఉండదు..



సమంత నటించిన తాజా సినిమా 'యశోద'. సరోగసీ అంశంపై రూపొందిన ఈ మూవీ ప్రదర్శన ఆపేయాలంటూ 'ఈవా' హాస్పిటల్ వాళ్లు అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. 'మా హాస్పిటల్ పేరుని సినిమాలో వాడారు. తమ బ్రాండ్‌ని కించపరిచేలా సన్నివేశాలు ఉన్నాయి' అంటూ సదరు హాస్పిటల్ యాజమాన్యం కోర్టుని ఆశ్రయించింది. దీంతో యశోద మేకర్స్ 'ఈవా' అనే పేరు ఇక సినిమాలో కనపడదు అంటూ ఈ సమస్యకి ముగింపు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో సినిమా నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ 'మా సినిమాలో 'ఈవా' అనే పేరు కాన్సెప్ట్ ప్రకారం పెట్టింది. వేరొకరి మనోభావాలను దెబ్బతీయడానికి కాదు. హాస్పటల్ యాజమాన్యాన్ని కలిసి జరిగింది చెప్పాను. ఇక ఫ్యూచర్‌లో 'ఈవా' అనే పదం యశోద సినిమాలో కనపడదు. మా నిర్ణయాన్ని 'ఈవా' వారు కూడా అంగీకరించారు. ఈ సమస్య ఇంతటితో పరిష్కారం అయ్యింది' అన్నారు.

'హిట్-2'లో ఏం ఉంటుందంటే..

నాని సమర్పణలో వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి త్రిపురనేని నిర్మిస్తోన్న హిట్-2 చిత్రం డిసెంబర్ 2న విడుదలవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు శైలేష్ కొలను సినిమా విశేషాలు మీడియాతో పంచుకున్నారు.

హిట్-2లో చాలా ట్విస్టులుంటాయి. హిట్ ఫస్ట్ కేస్ సమయంలో దిశ ఘటన జరిగింది. సెకండ్ కేస్ సమయంలో మళ్లీ ఇలాంటి (శ్రద్ధా వాకర్) ఘటన జరిగింది. అలాంటి క్రిమినల్స్ సమాజంలో ఉన్నారు. వారి పట్ల మనం అప్రమత్తంగా ఉండాలనే ఆలోచన జనాలకు వచ్చినా నాకు సంతోషమే. క్రైమ్ స్టోరీల కోసం నేను చేసే రీసెర్చ్ కొత్తగా ఉంటుంది. పోలీస్ వాళ్లు ఒక్క బుల్లెట్ కాల్చినా కూడా లెక్క చెప్పాల్సి ఉంటుంది. అందుకే నా సినిమాలో హీరోల చేతిలో గన్స్ ఉన్నా కూడా ఎక్కువగా కాల్చరు. క్రిమినల్స్ ఎందుకు ఇలా మారుతారు? అనే చర్చ ఈ సినిమాలో ఉంటుంది. ఇది కరెక్ట్, ఇది తప్పు అని మాత్రం నేను చెప్పలేదు. ప్రేక్షకులే ఆ సీన్‌లోని తప్పేంటి? సరైనదేంటి? అనేది తెలుసుకుంటారు. క్లైమాక్స్‌లో కొత్త శేషను చూస్తారు. కోడి బుర్ర అనేది నా ఊత పదం. అదే డైలాగ్‌ను ఇందులో పెట్టాం. అది హీరో కావాలని అన్నాడా? ఎందుకు అన్నాడు? అనే విషయం సినిమా చూస్తే తెలుస్తుంది. లవ్ స్టోరీ కూడా కావాలని పెట్టింది కాదు. ఓ కేసును పోలీస్ ఆఫీసర్ టేకప్ చేస్తే ఆయన పర్సనల్ లైఫ్‌లో ఎలాంటి పరిస్థితులు ఏర్పడతాయ్? అనేది కూడా చూపించాం. థ్రిల్లర్ జానర్ అయినా కూడా ఫ్యామిలీ అంతా కనెక్ట్ అయ్యేలా కథ రెడీ చేశాను. ఫస్ట్ పార్ట్‌ను ఆరు నెలల్లో చేశాను. సెకండ్ పార్ట్‌కు ఏడాది పట్టింది. కరోనా వల్ల మరింత ఆలస్యమైంది. ఇకపై నేను రీమేక్స్ తీయను. హిట్ మూడో పార్ట్ కోసం పెద్దగా ప్లాన్ చేస్తున్నాం. త్వరలోనే చెబుతాం. హిట్ సెకండ్ కేస్‌ను హిందీలోనూ డబ్ చేస్తున్నారు. ఇక్కడ రిలీజ్ అయిన రెండు మూడు వారాల తరువాత అక్కడ డబ్ చేస్తాం. నా డైరెక్షన్ టీంలో చాలా మంది ఉన్నారు. చిన్న వాళ్లున్నారు.. పెద్దవాళ్లున్నారు.. సినిమా అంటే పిచ్చి ఉన్న వాళ్లే నా టీంలో ఉన్నారు. నా టీం అంటే నాకు ఫ్యామిలీ. వాళ్లందరికీ డైరెక్షన్ చాన్స్ రావాలి. నా దగ్గరి నుంచి వెళ్లిపోవాలని అని కోరుకుంటాను.

తెలుగులోనూ 'రంజితమే...' పాట

హీరో విజయ్ నటిస్తున్న చిత్రం 'వారసుడు'. తమిళంలో వారిసు పేరుతో విడుదల కానుంది. వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ప్రమోషన్‌లో భాగంగా భాగంగా మేకర్స్ ఇటీవలే రంజితమే సాంగ్‌ను రిలీజ్ చేశారు. థమన్ స్వర పరిచిన ఈ పాట తెలుగులోనూ విడుదల చేసేందుకు సిద్ధమైంది. ఈ నెల 30న విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. తమిళ వెర్షన్‌ను హీరో విజయ్, ఎమ్.ఎమ్ మానసితో కలిసి ఆలపించాడు. కాగా తెలుగు వెర్షన్‌ను అనురాగ్ కులకర్ణి పాడనున్నాడు. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్, నిర్మిస్తున్నారు. ద్విభాషా సినిమాగా రూపొందిన ఈ సినిమాలో విజయ్‌కు జోడీగా రష్మిక మందన్నా నటిస్తుంది.



ఓటీటీలో 'భగత్‌సింగ్ నగర్'

వాలాజా క్రాంతి దర్శకత్వంలో విదార్థ్ హీరోగా, ధృవిక హీరోయిన్‌గా నటించిన చిత్రం 'భగత్ సింగ్ నగర్'. ఇండియా మీడియా హౌస్ పతాకంపై వాలాజా గౌరి, రమేష్ ఉడత్తు సంయుక్తంగా నిర్మించారు. తెలుగు, తమిళ భాషల్లో థియేటర్స్‌లో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ చిత్రం ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈస్ట్ వెస్ట్ ఎంటర్‌టైన్మెంట్ ద్వారా డిసెంబర్ 2న హంగామా, ఎం.ఎక్స్ ప్లేయర్‌లో విడుదల కానుంది. డిసెంబర్ 5న అమెజాన్ యు.ఎస్, యు.కెల్లో స్ట్రీమ్ అవుతున్నట్లు నిర్మాత రమేష్ తెలిపారు.

ప్రి క్వార్టర్స్‌కు నెదర్లాండ్స్, సెనెగల్

- కతార్, ఈక్వెడార్ ఔట్..
- ముగిసిన గ్రూప్-ఏ లీగ్ మ్యాచ్‌లు

కతార్ జట్టుపై గోల్ కొడుతున్న నెదర్లాండ్స్ ఆటగాడు కాడీ గప్కో

గోల్ కొట్టిన ఆనందంలో సెనెగల్ ఆటగాళ్లు

దోహా: ఫిఫా ప్రపంచకప్-2022 గ్రూప్-ఏ నుంచి ప్రి క్వార్టర్‌ఫైనల్లోకి నెదర్లాండ్స్, సెనెగల్ జట్లు దూసుకెళ్లాయి. మంగళవారం జరిగిన గ్రూప్-ఏ ఆఖరి లీగ్ మ్యాచ్‌లలో ఫేవరెట్ నెదర్లాండ్స్ జట్టు 2-0గోల్స్ తేడాతో ఆతిథ్య కతార్‌ను, సెనెగల్ జట్టు 2-1గోల్స్ తేడాతో ఈక్వెడార్‌ను ఓడించాయి. నెదర్లాండ్స్ తరపున కాడీ గప్కో(26వ ని.), ఫ్రెంకీ(49వ ని.) ఒక్కో గోల్ చేశారు. లీగ్ దశలో నెదర్లాండ్స్ మొత్తం 3 మ్యాచ్‌లు ఆడి ప్రత్యర్థి జట్టుకు ఒక్క గోల్ మాత్రమే ఇచ్చి 5గోల్స్ కొట్టడం విశేషం. దీంతో ఆ జట్టు ఈ గ్రూప్‌లో 7 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఇక సెనెగల్-ఈక్వెడార్‌ల మధ్య ఉత్కంఠభరితంగా మ్యాచ్‌లో సెనెగల్ జట్టు 2-1తో విజయం సాధించింది. దీంతో ఆ జట్టు 6పాయింట్లతో 2వ స్థానంలో నిలిచి ప్రి క్వార్టర్స్‌కు చేరగా.. ఈక్వెడార్ జట్టు నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌ను 1-1తో డ్రా చేసుకొని, కతార్‌పై 2-0తో గెలుపొందింది. దీంతో ఆ జట్టు ఖాతాలో 4పాయింట్లు ఉన్నా.. ఈ మ్యాచ్‌ను ఈక్వెడార్ జట్టు డ్రా చేసుకొన్నా ప్రి క్వార్టర్స్‌కు అర్హత సాధించేది. కానీ ఆ జట్టు ఆశలపై సెనెగల్ జట్టు నీళ్లు చల్లింది. చివరి నిమిషం వరకు ఉత్కంఠభరితంగా సాగినా ఈ మ్యాచ్‌లో సెనెగల్ జట్టు 2-1తో గెలిచి ఈక్వెడార్ ఆశలు నీళ్లు చల్లింది. సెనెగల్ తరపున ఇస్మాయిలా 44వ నిమిషంలో పెనాల్టీని గోల్‌గా మలచగా.. కలిడోవ్(70వ ని.) మరో గోల్ కొట్టాడు. ఈక్వెడార్ తరపున ఏకైక గోల్‌ను మాయిసెస్(67వ ని.)చేశాడు. దీంతో లీగ్ దశలోనే ఈక్వెడార్, ఆతిథ్య కతార్ జట్లు నిష్క్రమించాయి. ఈ టోర్నమెంట్‌లో కతార్ జట్టు ఒక్క గోల్‌ను మాత్రమే చేయగల్గింది. అది సెనెగల్‌పై కతార్ స్ట్రయికర్ మహ్మద్ ముంతారి కొట్టాడు. ఈ టోర్నీకి ఆతిథ్యమిచ్చిన కతార్ జట్టు ఒక్క మ్యాచ్‌లోనూ గెలుపొందలేకపోయింది.

పాయింట్ల పట్టిక

దేశం	ఆ	గె	డ్రా	ఓ	చే.గో.	ఇ.గో.	గో.వ్య.	పా
గ్రూప్-ఏ								
నెదర్లాండ్స్	3	2	1	0	5	1	4	7
సెనెగల్	3	2	0	1	5	4	1	6
ఈక్వెడార్	3	1	1	1	4	3	1	4
కతార్	3	0	0	3	1	7	-6	0

ఫిఫా ప్రపంచకప్‌లో నేడు...

గ్రూప్-డి: ట్యునీషియా X ఫ్రాన్స్(రా.8.30గం॥లకు)
ఆస్ట్రేలియా X డెన్మార్క్(రా.8.30గం॥లకు)
గ్రూప్-సి: పోలండ్ X అర్జెంటీనా(రా.12.30గం॥లకు)
సౌదీ అరేబియా X మెక్సికో(రా.12.30గం॥లకు)

రేసులో నయాన్ మోంగియా, మణిందర్ సింగ్

సెలెక్షన్ కమిటీ దరఖాస్తులకు ముగిసిన గడువు

ముంబయి: భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు (బిసిసిఐ) నూతన సెలెక్షన్ కమిటీ పదవులకు టీమిండియా మాజీ క్రికెటర్లు రేసులో నిలిచారు. సోమవారంతో ముగిసిన గడువు అనంతరం మాజీ వికెట్ కీపర్ నయాన్ మోంగియాతోపాటు ఎడమచేతి వాటం స్పిన్నర్ మణిందర్ సింగ్, శివ్ సుందర్ దాస్‌తోపాటు అజయ్ రాత్రా పేర్లు ప్రధానంగా ఉన్నాయి. వీరితోపాటు 50కి పైగా దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. సెలెక్షన్ కమిటీకి దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు కనీసం 7టెస్టులు, 30ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు గానీ, 10వన్డేలు, 20 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు గానీ ఆడి ఉండాలని బిసిసిఐ నిబంధన విధించింది. అలాగే 60ఏళ్ల లోపు వారే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొంది. మొత్తం ఐదుగురు అభ్యర్థుల సెలెక్షన్ కమిటీలో ఒకరి ఛైర్మన్‌గా ఎన్నుకోవాల్సి ఉంటుంది. అలాగే ఈస్ట్ జోన్‌నుంచి ఒక ప్లేయర్‌ను తప్పనిసరిగా ఎన్నుకోవాల్సి ఉంటుంది. నూతనంగా ఎన్నికైన సెలెక్షన్ కమిటీ 2023లో స్వదేశంలో శ్రీలంకతో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్ కోసం భారతజట్టును ఎన్నుకోవాల్సి ఉంటుంది. టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సెమీస్‌లో ఓటమితో బిసిసిఐ చేతన్ శర్మ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీని అర్ధాంతరంగా రద్దు చేసి కొత్త సెలెక్టర్ల కోసం దరఖాస్తులను ఆహ్వానించిన సంగతి తెలిసిందే.

లక్ష్యసేన్‌కు 6వ ర్యాంక్

బిడబ్ల్యుఎఫ్ ర్యాంకింగ్స్ విడుదల

లాసన్నె: ప్రపంచ బ్యాడ్మింటన్ ఫెడరేషన్(బిడబ్ల్యుఎఫ్) తాజా ర్యాంకింగ్స్‌లో భారత యువ షట్లర్ లక్ష్యసేన్ కెరీర్ బెస్ట్ ర్యాంక్‌లో నిలిచాడు. మంగళవారం ప్రకటించిన పురుషుల ర్యాంకింగ్స్‌లో లక్ష్యసేన్ 6వ స్థానంలో నిలిచాడు. 21ఏళ్ల లక్ష్యసేన్ ఈ ఏడాదిలో 23టోర్నమెంట్‌లు ముగిసిన అనంతరం 75,024పాయింట్లతో ఈ ర్యాంక్‌కు చేరాడు. ఇక మాజీ నంబర్‌వన్ ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ 11వ, హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్ 12వ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. ఇక మహిళల డబుల్స్‌లో గాయత్రి-త్రీషా జోడీ మహిళల డబుల్స్‌లో టాప్-20లో చోటు దక్కించుకున్నారు. ఈ జోడీ తాజా ర్యాంకింగ్స్‌లో 19వ స్థానంలో నిలిచారు. బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో ఈ జోడీ కాంస్య పతకం సాధించడంతో వీరు 17 టోర్నమెంట్‌ల ద్వారా 46,020పాయింట్లతో ఈ ర్యాంక్‌కు చేరారు. ఇక పురుషుల డబుల్స్‌తిలో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ జోడీ 7వ ర్యాంక్‌లో నిలువగా.. మహిళల సింగిల్స్‌లో పివి సింధు 6వ ర్యాంక్‌లోనే ఉంది.

భారత్ X న్యూజిలాండ్ మూడో, చివరి వన్డే నేడు

పొంచి వున్న వర్షం ముప్పు

క్రైస్ట్‌చర్చ్: భారతజట్టు న్యూజిలాండ్‌తో బుధవారం మూడో, చివరి వన్డేలో తలపడనుంది. తొలి వన్డేలో న్యూజిలాండ్ జట్టు 7వికెట్ల తేడాతో టీమిండియాను ఓడించగా.. రెండో వన్డే వర్షం కారణంగా రద్దు అయ్యింది. దీంతో క్రైస్ట్‌చర్చ్ వేదికగా జరిగే మూడో వన్డేలో టీమిండియా సిరీస్‌ను సమం చేయనుంది. తొలి వన్డేలో శిఖర్ ధావన్, శుభ్‌మన్, శ్రేయస్ బ్యాటింగ్‌లో రాణించినా.. బౌలర్ల వైఫల్యంతో టీమిండియా ఓటమిపాలైంది. ఇక న్యూజిలాండ్ జట్టులో ఓపెనర్లు నిరాశపరిచినా.. కెప్టెన్ విలియమ్సన్, టామ్ లాథమ్ నాల్గో వికెట్‌కు డబుల్ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును గెలిపించారు. కివీస్ పర్యటనలో టీమిండియా టి20 సిరీస్‌ను గెలుచుకుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68